సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శుక్రవారం 29 నవంబర్ 2024 : పేజీలు 8

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

## మంత్రికి చమర్తి ఘన స్వాగతం

అన్నమయ్య జిల్లాబ్యూరో, మేజర్‌న్యూస్ కడప జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతి నుండి కడపకు వెళ్లే సమయంలో రాజంపేటలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కి రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు గజమాలతో ఘన స్వాగతం పలికారు. భారీగా టిడిపి శ్రేణులు రాజంపేట భువనగిరిపల్లి ఆర్చి వద్ద భారీగా టిడిపి శ్రేణులు చమర్తి ఆధ్వర్యంలో మొదటి సారిగా రాజంపేటకు విచ్చేసిన మంత్రికి అపూర్వ స్వాగతం అందించారు. అనంతరం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారులే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా రహదారుల మరమ్మతుల పనులు సాగుతున్నాయని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా 4లో





# అవినీతి కేంద్రంగా ఉపాధి హామీ

**ఉపాధి హామీ పథకం అంటే పనికి ఆహార పథకం అనే ఉద్దేశం వచ్చేలా ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో నెలకొల్పిన కార్యక్రమం. అయితే ఈ పథకం ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతంలో ఉండే పేదలకు కనీసం వంద రోజులు పనిని అందించి గౌరవమైన జీవితాన్ని గడిపేలా, పేదలకు ఉపాధి భరోసా కల్పించేలా ఏర్పాటుచేసిన కార్యక్రమం. అయితే ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అనే పేరు పెట్టిన ఈ పథకంలో అసలు కంటే కొసరు ఎక్కువైందని భారీగా ఆరోపణ వినిపిస్తున్నాయి. అందుకే అనేక నియోజకవర్గాలలో ఉపాధి హామీ అంటే అవినీతికి కేరాఫ్ అడ్రస్ అంటూ అనేక ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. మరి ఆ కథ ఏంటో ఇప్పుడు చూద్దాం.**

- ఇష్టారాజ్యంగా ఫీల్డ్ అసిస్టెంట్లు
- రాజకీయ కోణంలోనే నియామకాలు,,
- ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగానికి భారీ గిరాకీ
- అసలు వారి కంటే కొసరి వారే ఎక్కువ
- లోపించిన పర్యవేక్షణ...ప్రభుత్వ ఆశయాలు గాలికి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఈ పథకం పేదలకు వంద రోజులు పనిని అందించే హామీతో నెలకొల్పితే ప్రస్తుతం ఈ పథకం అవినీతికి అడ్డాగా, కొందరు అధికారులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు లక్షలాది రూపాయలు దోచుకునే హామీ పథకంగా తయారైందని జోరుగా విమర్శలు వస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం పంచాయతీలలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తున్న అక్కడ పనికి వచ్చే వారి కంటే పనికి రాకుండానే రికార్డుల్లో నమోదవుతున్న వారు భారీగా ఉన్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇవి ఆరోపణలు అనుకుంటే పొరపాటు అవుతుంది కానీ అనేక సార్లు ఉపాధి హామీలో జరుగుతున్న అవకతవకలు బయటపడుతూనే ఉంటాయి. అవి ఎంతలా అంటే ఓనమాలు కూడా సరిగ్గా రాని ఫీల్డ్ అసిస్టెంట్లు ఐదేళ్ల కాలంలో లక్ష అధికారులు కావడం చూస్తుంటే మరి ఉపాధి హామీ పేదలకు హామీనా లేక అవినీతికి హామి నా అర్థం కాని పరిస్థితి ఇలా తయారైంది. ఇప్పటికే అనేక మండలాలలో ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలు తెలుసుకుంటేనే భయపడే పరిస్థితి. దేశ విదేశాలలో ఉన్నవారు, అసలు ఎప్పుడు పనికి వెళ్ళని వారు, బడా కోటీశ్వరులు కూడా ఉపాధి హామీ పనులకు వెళ్తున్నారని రికార్డుల్లో దర్శనమిస్తుం డడం చూస్తుంటే మరి ఈ మాయ ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి ప్రతి మండలంలోని ఉపాధి హామీ పథకానికి ఒక అధికారి నియమితులైన మరి ఆ అధికారులు కూడా చాలామంది చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో ఉపాధి హామీని నమ్ముకుని పేదలు బాగుపడుతున్నారు లేదో తెలియదు కానీ ఈ పథకాన్ని నమ్ముకుని అనేకమంది లక్షాధికారులు అవుతున్నారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. 4లో

# పులివెందుల అభివృద్ధి శూన్యం

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి




**మున్సిపాలిటీలో డబ్బులు లేవని చెప్పడం విడ్డూరం**
**మున్సిపాలిటీలో ఇంటి పన్నుల విషయంలో గోల్మాల్**
**సెంట్రల్ బోలే వార్డు పరిస్థితి దారుణం**
**కోట్ల రూపాయల డబ్బులు ఎక్కడ పెట్టినట్లు**
**ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి చేయాలన్నడం హాస్యాస్పదం**

పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో 650 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని కానీ పులివెందులలో అభివృద్ధి శూన్యం అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీలో లైట్లుకు, మోటర్ల మరమ్మత్తులు చేయాలన్న మున్సిపాలిటీలో డబ్బులు లేవని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. పులివెందుల మున్సిపాలిటీలో సిమెంట్ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు చేసుకోకుండా ఎన్డీఏ కూటమి పనులు చేపించాల అనడం చాలా సిగ్గుగా ఉంది అన్నారు. రింగ్ రోడ్డు చుట్టూ కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి లైట్లు వేయడం అవి వృధాగా ఉండడం మున్సిపాలిటీ వారి మీద ఆర్ అండ్ బి అధికారులు ఆర్‌అండ్‌బి అధికారుల మీద మున్సిపాలిటీ వారు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో పాడనిధులతో ఎప్పుడు పూర్తి చేయకూడదని ఆయన ప్రశ్నించారు. సెంట్రల్ బోలే వార్డు పరిస్థితి దారుణంగా ఉందన్నారు. మున్సిపాలిటీలో కుక్కల బెడద, పందుల బెడద ఎక్కువగా ఉన్నదన్నారు. కుక్కలను తరలించేందుకు కూడా మున్సిపాలిటీలో డబ్బులు లేకపోవడం చాలా దారుణమైన పరిస్థితి అన్నారు. మున్సిపాలిటీలో ఇంటి పన్నుల విషయంలో చాలా గోల్మాల్ జరుగుతుందని ఆయన అన్నారు. నా 8లో

# ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిబాపూలే

## పూలే వర్ధంతి సభలో జేసీ అదితిసింగ్



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్ : నవంబర్ 28 : మహాత్మా జ్యోతిబా పూలే అందరికి ఆదర్శ ప్రాయుడు అని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని జేసీ అదితి సింగ్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జరిగిన మహాత్మ జ్యోతిబా పూలే వర్థంతి సభా కార్యక్రమానికి జేసీ అదితి సింగ్ హాజరై.. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జేసీ మాట్లాడుతూ.. సామాన్య జీవితంతో అసాధారణంగా కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. అట్టడుగు వర్గాల ప్రజలను.. దోపిడీ వ్యవస్థ, అంటరాని తనం నుండి విముక్తి చేయడానికి నిరంతరం కృషిచేసిన మహోన్నత వ్యక్తి పూలే అన్నారు. కార్యక్రమంలో డిఆర్వో (ఇంచార్జి) శ్రీనివాసులు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి (ఇంచార్జి) కృష్ణయ్య పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె, మేజర్‌న్యూస్: సబ్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ ఫిడర్ కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు జేఇ శివదినేష్ కుమార్ వెల్లడించారు. ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, ఎస్సీ కాలనీ, టిటిడి కళ్యాణ మండపం, చైతన్య స్కూల్, కాపువీధి, మెయిన్ బజార్, పంచాయతీ కార్యాలయం, బిడాలమిట్ట ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

# వెంగయ్య పార్థివ దేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బద్వేల్, మేజర్‌న్యూస్: మడకలవారి పల్లె గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ నాయకుడు చిట్టిబోయిన వెంగయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరిసుధా గురువారం మడకలవారిపల్లె గ్రామాన్ని వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలకవారి పల్లి గ్రామంలో ఒక మంచి నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని ఆమె కోరారు. ఆమె వెంట బద్వేల్ వైసిపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందరరామిరెడ్డి, సీనియర్ నాయకులు బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త పుత్త శ్రీరాములు,కౌన్సిలర్ రమేష్ బాబు సాక్షి రాజన్న పిఈటి మాస్టర్ వెంకటసుబ్బయ్య రొయ్యల కృష్ణ తదితర పార్టీ నాయకులు పాల్గొని ఆయన మృతదేహానికి సంతాపం తెలిపారు.

# జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం పరిషత్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పోరుమామిళ్ల మండల జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం భాష, ఎంపీడీవో రమణారెడ్డి, ఎంపీటీసీలు ఇసాక్, జల్లి వెంకటయ్య, హ్యూమన్ రైట్స్ సభ్యులు ముత్యాల ప్రసాద్ రావు, ఫణి రావు, నాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో, మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినట్లు ముద్దనూరు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని, సామాజిక ఉద్యమకారుడు అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, ఆయన సేవలను కొనియాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారని వివరించారు.

# గ్రామాలు ఐక్యంగా ఉండాలి స్వామి శరణానంద



కలసపాడు,మేజర్‌న్యూస్ : కలసపాడు గ్రామంలో ఆర్ట్ఆఫ్‌లివింగ్ ఆధ్వర్యంలో మహా రుద్రపూజ నిర్వహించారు స్వామి శరణానంద మాట్లాడుతూ గ్రామాలు ఐక్యంగా వుండాలన్నారు ఏకార్యక్రమము చేయాలన్నా మనసు నిచ్చల స్థితిలో ఉండాలన్నారు లేని పక్షంలో ఏపని కూడా చేయలేరన్నారు. శివ నామస్మరణ చేయడముతో మనసు శాంతిస్తుందన్నారు. పల్లెలు ప్రశాంతతతో నిండి ఉంటాయాన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో టీచర్ రమణారెడ్డి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్ నారాయణారెడ్డి సంఘ సేవకులు ఆర్మీ అధికారి వెంకటరామిరెడ్డి, పులి వీరారెడ్డి గోపాలరెడ్డి, మెడికల్ రవి ఆర్ట్ఆఫ్‌లివింగ్ యూవాచార్య అంబవరం నారాయణరెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ

### పెద్ద ఎత్తున మానవహారం




ముద్దనూరు, మేజర్‌న్యూస్: జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ముద్దనూరులో ర్యాలీ, మానవహారం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి తెలిపారు. జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా ముద్దనూరులో ర్యాలీ, మనోహరం కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా మండల సమాఖ్య ఆధ్వర్యంలో నవంబర్ 25 నుంచి డిసెంబర్ 23 వరకు గ్రామ, మండల, ఎస్ హెచ్ జి స్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. లింగ నిర్ధారణ పై, అలాగే లింగ వివక్షత చట్టరీత్యా నేరమని, అమ్మాయిలను అబ్బాయిలను సమానంగా చూడాలని, మహిళలపై అత్యాచారాలను అరికట్టాలని, అలాగే బాల్య వివాహాలను అరికట్టడం, తదితర వాటి పైన నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ సాగింది. ఎస్ హెచ్ జి మహిళలు, విద్యార్థినీ విద్యార్థులతో ఈ ర్యాలీ సాగింది. అనంతరం స్థానిక పాత బస్టాండ్ సర్కిల్లో పెద్ద ఎత్తున మానవ హారంను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ముంతాజ్ బేగం, ఏపిఎం అపర్ణ దేవి, వెలుగు సీసీలు ఇబ్రహీం, రామాంజనేయరెడ్డి, జయరాం, దస్తగిరి, వివోఏలు, ముద్దనూరు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలించిన

### ఎంపీడీవో కుళాయి బాబు

చింతకొమ్మదిన్నె :మేజర్ న్యూస్, గ్రామపంచాయతీ యందు జరుగుతున్న ఉపాధి హామీ పనులను చింతకొమ్మ దిన్నె ఎంపీడీవో కుల్లాయి బాబు పరిశీలించారు, అనంతరం జి వెంకటలక్ష్మి పొలం నందు జరుగుతున్న ఫారం పాండు పనిని పరిశీలించారు, కంది మహేశ్వరి నిర్మిస్తున్న పశువుల షెడ్డు నిర్మాణాలను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు, అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ పనులు నాణ్యతతో చేయాలని కూలి 300 రూపాయలు వచ్చేటట్లు పనులు చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో బి రామాంజుల రెడ్డి,ఈసీ అన్నా నాయక్ సాంకేతిక సహాయకులు మహబూబ్ అలీ మరియు క్షేత్ర సహాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 30నే పెన్షన్లు పంపిణీ..!

### టిడిపి సీనియర్ నాయకుడు మంచూరు సూర్యనారాయణ రెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పెన్షన్లు డిసెంబర్ 1న ఆదివారం సెలవు దినం కావడంతో బద్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల పెన్షన్ దారులు అందరికీ నవంబర్ 30వ తేదీనపెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రముఖ రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణరెడ్డి పట్టణంలోని ఆయన నివాసంలో గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. పెన్షన్ దారులు అందరూ నవంబర్ 30నే తమ తమ గ్రామాల్లో అందుబాటులో ఉండాలని అధికారులు తమ తమ ఇండ్ల వద్దకు వచ్చిపెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ విషయాన్ని అవ్వ, తాతలు, వితంతువులు, వికలాంగులు, తల సేమియా బాధితులు, డయాలసిస్ బాధితులు వివిధ రకాల పెన్షన్ దారులు గమనించాలని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

# రబీలో పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు తప్పనిసరి

### లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలో రబీ 2024 లో సాగు చేసిన ప్రతి పంటను ఈ-పంట నమోదు చేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయధికారి రమేష్ వివరించారు. బుధవారం నుంచి పంట నమోదు చేయడానికి వీలుగా అందరు రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఈ-పంట అప్లికేషన్ అందుబాటులోకి వచ్చిందని ఆయన తెలిపారు. మండలంలోని ఇప్పట్ల మరియు కోమనూతల ఎగువపల్లి గ్రామాలలో జరుగుతున్న ఈ -పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎటువంటి అవకతవకలు లేకుండా ఖచ్చితంగా పంట నమోదు చేయాలని మండల, జిల్లా, డివిజనల్, రాష్ట్రస్థాయి అధికారులు నమోదు ప్రక్రియను తనిఖీ చేస్తారని ఏవైనా వ్యత్యాసాలు కనిపిస్తే వెంటనే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటారన్నారు. పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులైవుతారని తెలియచేసారు. మండల వ్యాప్తంగా సుమారు 4500 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగు లో ఉన్నాయని, రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఈ -పంట నమోదు చేయలని సిబ్బంది కి సూచించారు. అలాగే శనగ, వేరుశెనగ, మినుము, పెసర, జొన్న, వరి, ప్రొద్దుతిరుగుడు, నువ్వులు సాగు చేసిన రైతులు పంటల భీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది హరిసిల్ప, పవన్ కళ్యాణ్, రైతులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేముల మేజర్ న్యూస్: శుక్రవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా వేముల సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉన్నట్లు విద్యుత్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం వల్ల వేముల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును అని కావున రైతులు ప్రజలు విద్యుత్ వినియోగ దారులు అందుకు సహకరించాలని వారు గురువారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ కోరారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు



సిద్ధవటం, మేజర్ న్యూస్ మండలంలోని 18 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ తనిఖీల్లో భాగంగా నవంబర్,29 నుండి డిసెంబర్,5 తేదీ వరకు సామాజిక తనిఖీలు ఉంటాయని మండల కేంద్రమైన సిద్దవటం ఉపాధి హామీ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి గురువారం తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో సామాజిక ఉపాధి హామీ తనిఖీల్లో భాగంగా ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో నరసింహులు, స్టేట్ రిసోర్స్ పర్సన్, భాస్కర్ హౌసింగ్ ఏఈ చెన్నయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలలో ఎన్‌సిసి క్యాడెట్స్ పేరెంట్స్ మీట్



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో ఎన్.సి.సి క్యాడెట్స్ పేరెంట్స్ మీట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు 35 ఆంధ్ర బెటాలియాన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ ఏం.యెన్ మోనిష్ హాజరయ్యారు.కళాశాలలోని ఎన్.సి.సి క్యాడెట్స్ కనబరచిన ఘనతను కొనియాడారు. క్యాడెట్స్ తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద యూనీఫాం యువజన దళంగా ఎన్సీసీ ప్రసిద్ధి పొందిందని, రేపటి పౌరుల్లో క్రమశిక్షణ,సేవాభావం,దేశభక్తి,నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఎన్సీసీ ఎంతో ప్రసిద్ధి చెందిందని ఆయన అన్నారు. ఆధునిక విద్యా వ్యవస్థలో ప్రతి విద్యార్థి ఎన్సీసీ చోటు కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని,ఎన్సీసీ క్యాడెట్ వారానికి కనీసం నాలుగు గంటల చొప్పున సమయం కేటాయించాల్సి ఉంటుందన్నారు.పైచదువులకు వెళ్లేందుకు కూడా ఎన్సీసీ ధ్రువపత్రాలు ఉపయోగపడే తీరుపై విద్యార్థులకు వారి తలిదండ్రులకు అవగాహన కల్పించారు. సీ సర్టిఫికెట్ పొందిన అభ్యర్థులకు ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆర్మీలో అవకాశం కల్పిస్తారని, ఎన్సీసీ ఏ,బీ,సీ సర్టిఫికెట్లు కలిగిన వారికి పోలీస్ నియామక పరీక్షల్లో అదనంగా మార్కులు కేటాయిస్తారని, వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలు, నిఘా, భద్రత,సెక్యూరిటీ ఉద్యోగాల్లో వీరికి ప్రాధాన్యం లభిస్తుందన్నారు. కళాశాలలోని 29 మంది క్యాడెట్స్ 100 శాతం ఉతీర్ణతతో సీ-సర్టిఫికెట్లు పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అభినందనలు తెలియజేశారు. కార్యకమంలో కళాశాల ఎన్.సి.సి లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేజర్ లోగనాథన్ పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు బీమా, ధీమా



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : టిడిపి సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు బీమాతో పాటు ధీమా లభిస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామిశెట్టి కృష్ణ (కమలామత్రి) తెలిపారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు గురువారం నీరుగుట్టువారిపల్లి, చౌడేశ్వరినగర్ నందు నాయకు లతో కలిసి విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామిశెట్టి కృష్ణ మాట్లాడుతూ నాయకులు,కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశమేనన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారన్నారు. నీరుగుట్టువారిపల్లెలో నిర్విరామంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోందని, ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందని, ఎక్కువ సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జె.వి.రమణ, ఎస్.నాగిరెడ్డి, సురేష్, రెడ్డి కేశవ, గణేష్, రెడ్డి పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆత్మబంధువు మహాత్మ జ్యోతిరావు పూలే



మదనపల్లెటౌన్, మేజర్ న్యూస్ : మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల ఆత్మబంధువని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. గురువారం పూలే 135వ వర్ధంతిని పురస్కరించుకొని మదనపల్లి పట్టణం, నీరుగట్టువారిపల్లి టమోటా మార్కెట్ యార్డ్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి,ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలోని అణగారిన వర్గాల విద్యాహక్కులు, సామాజిక సమానత్వం కల్పించేందుకు చేసిన కృషి అమోఘమని కొనియాడారు.ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, సమసమాజ స్థాపన కోసం పరితపించిన చిరస్మర ణీయుడు పూలే అని కొనియాడారు. ఆ మహనీయుడు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నీలకంఠ, పురుషోత్తం, యర్రబల్లి వెంకట్రమణా రెడ్డి, కృష్ణ, నవీన్‌చౌదరి, ప్రసాద్, గురునాథ్ యాదవ్, జెసిబి మధు, జెసిబి వేణు, చెంగ్రాయుడు, జీవి నాయుడు, ప్రభాకర్, రమణ, శేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ధరల పెంపుతో సామాన్యుల నడ్డి విరుస్తున్న కూటమి సర్కార్

**- వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్**



మదనపల్లె, మేజర్ న్యూస్ : సీఎం చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసి వీరబాదుడు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని మదనపల్లె వైయస్సార్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ధరలు పెరిగి పేదలు గగ్గోలు పెడుతుంటే సీఎం చంద్రబాబునాయుడు నిమ్మకు నీరెత్తినట్లు వున్నారని విమర్శలు గుప్పించారు. ఆనాడు బాదుడే బాదుడు అని తిరిగిన చంద్రబాబునాయుడు ఇప్పుడు చేస్తున్నదేమిటి, వీర బాదుడు కాదా అన్నారు. నాణ్యమైన కరెంట్ ఇస్తామని కరెంట్ చార్జీలు పెంచబోమని చెప్పి ఇప్పుడు కరెంటు బాదుడు బాదుతున్నారని, నాడు లోకేష్ రైతులను ఉద్దేశించి స్మార్ట్ మీటర్లు ఎవరూ పెట్టుకోవద్దని, అవి బిగిస్తే బద్దలు కొట్టాలని చెప్పి, బిగించేస్తున్నారని, ఇది రైతులను మోసం చేసినట్లు కాదా అని ప్రశ్నించారు. నూనె దగ్గర నుండి పప్పులు, ఉప్పు, కూరగాయల రేట్లు అమాంతం పెరిగాయని, వైయస్ ఆర్‌సీపీ ప్రభుత్వంలో ఉన్న ధరలను ప్రజలకు ఒక్కసారి గమనించాలన్నారు. ఎన్నికల సమయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై నిందలు మోపి, అసెంబ్లీ సాక్షిగా అన్ని నిజాలు బయటకు వస్తున్నాయని, మరి ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సమావేశంలో సర్పంచ్ ఈశ్వరయ్య, కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్, అనంత ముని శేఖర్, నూరుల్లా, మల్లికార్జునరెడ్డి, కొత్తపల్లి మహేష్, చరణ్, యూనిస్, సాధిక్, యాసిన్ పాల్గొన్నారు.

## హోమంలో పాల్గొనే దంపతులు పేరు నమోదు చేసుకోవాలి

రామపురం మేజర్ న్యూస్: మూలస్థానేశ్వర స్వామి (శివాలయం హసనాపురం) శివాలయంలో డిసెంబర్ 7న ఆర్ష విజ్ఞాన పరిషత్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించే శ్రీ సుబ్రహ్మణ్య మూల మంత్రం తో సహస్ర ఆవృత్తుల హోమంలో పాల్గొనదలచిన దంపతులు వేయి రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు డిసెంబర్ 7న సుబ్రమణ్య షష్టి సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య మూల మంత్రముతో సహస్ర ఆవృత్తుల హెూమం విష్ణుభట్ల లక్ష్మీపతి ఘనపాటి సోమయాజులు ఆధ్వర్యంలో హెూమం నిర్వహిస్తున్నారు ఆసక్తి గల దంపతులు గంగ భవాని మూల స్థానేశ్వర స్వామి దేవస్థానం ఎస్‌బిఐ రామపురం బ్రాంచ్ పేరుపై 1000 చెల్లించి వారి గోత్రం నామాలతో హెూమం చేయవచ్చుననితెలిపారు

## మహిళ అభ్యుదయం కోసం పాటుపడిన మహనీయుడు పూలే



మదనపల్లె,మేజర్ న్యూస్ : దేశంలో మహిళా అభ్యుదయానికి బీజం వేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని తట్టివారిపల్లి సర్పంచ్ సిద్ధల దీప వేమారెడ్డి పేర్కొన్నారు. గురువారం జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని స్థానిక గ్రామ సచివాలయం నందు జరుపుకున్నారు. ఇందులో భాగంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దీప,వేమారెడ్డిలు మాట్లాడుతూ మహిళలను విద్యావంతులు చేసి, వారిలో చైతన్యం నింపడానికి జ్యోతిరావు పూలే దంపతులు ఎనలేని కృషి చేశారన్నారు. సమసమాజ స్థాపన కోసం పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన అహర్నిశలు శ్రమించారన్నారు.అటువంటి గొప్ప మహనీయుడు అడుగుజాడల్లో అందరం నడవాలని, తద్వారా సమాజంలో అసమానతలను రూపుమాపుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కె.రవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి.మెహతాజ్, మహిళా పోలీస్ డి.శ్రావణికుమారి కూటమి నాయ కులు నాగరాజ,మహేష్ పాల్గొన్నారు.

## నారా రామ్మూర్తి నాయుడుకి సుగువాసి నివాళులు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని నారా వారి పల్లెలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ మినిస్టర్ చంద్ర బాబునాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు దిశ దిన కార్యక్రమానికి గురువారం రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం హాజరై సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌తో కలిసి నివాళులర్పించారు. రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యం ఇవ్వాలని కోరుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా పనిచేసిన చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఆయన సేవలు వెలకట్టలేనివి తెలిపారు.

## ఉపాధ్యాయులకు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలను రద్దు చేయాలి



రామాపురం మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులకు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు రద్దు చేయాలనీ, ఏ జిల్లా ఆ జిల్లాలో నాన్ రెసిడెన్షియల్‌గా శిక్షణ ఇవ్వాలని ఈ ప్రభుత్వానికి అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న మొండి వైఖరితో వారు అనుకున్నదే మొండిగా అమలు చేయడం వల్ల ఇప్పటికీ ఇద్దరు ఉపాధ్యాయులు మృతి చెందడం తీవ్రంగా పరిగణిస్తున్నామని వెంటనే ఈ శిక్షణా కార్యక్రమాలను రద్దు చేయాలని, వీరి మృతికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ మజ హరుల్ హక్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ ముని రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఓబుల్ రెడ్డి ఎస్ జక్రియ భాష, జిల్లా కన్వీనర్ లియాకత్ అలీ, కో కన్వీనర్ అస్మత్ భాషా డిమాండ్ చేశారు.

ఈరోజు విజయనగరం జిల్లా గజపతి నగరం, బాలాజీ పాలిటెక్నిక్ కాలేజ్‌లో లీడర్షిప్ ట్రైనింగ్‌లో శ్రీనివాసరావు అనే ఉపాధ్యాయుడు హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెందడం ఉపాధ్యాయులను దిగ్భ్రాంతికి లోను చేసిందని అన్నారు. ఉపాధ్యా యుల జీవితాలతో ఆడుకుంటున్న రాష్ట్రస్థాయి అధికారుల మొండి వైఖరి నశించాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులందరికీ అందుబాటులో మండల లేదా డివి జన్ కేంద్రాల్లో శిక్షణ నిర్వహించాలలె తప్ప రెసిడెన్షియల్ శిక్షణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ఎక్కడి చెత్త అక్కడే

## జనావాసాల మధ్యనే చెత్త కుప్పలు.
## చెత్త వేయడం వల్ల విపరీతంగా దోమల బెడద
## చెత్త సేకరణ కేంద్ర ఉన్న నిరుపయోగం



నందలూరు మేజర్‌న్యూస్: నందలూరు మండల పరిధిలోని నాగి రెడ్డి పల్లి మేజర్ పంచాయతీలో 2013 సంవత్సరంలో అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం చెత్త ఒక చితనిల్వ చేసి చెత్త సేకరణ కేంద్రం ను ఏర్పాటు చేశారు. చెత్త సేకరణ కేంద్రం నుండి సంపద సృష్టించడం అనే నినాదంతో ఏర్పాటు చేశారు. కానీ అది ప్రస్తుతం మరుగున పడింది.మేజర్ పంచాయతీలో లక్షల పోసి నిర్మించిన కేంద్రాన్ని పక్కన పడేశారు. పేరు మాత్రమే మేజర్ పంచాయతి సమస్యలు వలయంలో ఉంది. చెత్తను ప్రజల నుండి సేకరించిన పారిశుద్ధ్య కార్మికులు చెత్తను సంపద సృష్టి కేంద్రం కు తరలించ కుండా ప్రజలు నివసించే




చోట కుప్పలు కుప్పలుగా వేస్తూ ఉండడంతో అడపాదడపా కురిసిన వర్షాలకు ఆ చెత్త మొత్తం కుళ్ళి దుర్వాసన వస్తూ, దోమలు విపరీతంగా పెరిగి ఇళ్ల లోనికి ప్రవేశించి ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం చూపిస్తున్నాయి ఈ మధ్య కాలంలోనే చాలామంది అనారోగ్య తో హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మేజర్ పంచాయతీలో చెత్త సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ దాన్ని నిర్వీర్యం చేసి పరిశుద్ధ కార్మికులు వారికి నచ్చిన చోట చెత్తను వేస్తూ ఉండడంతో ప్రజలు పడే ఇబ్బందులు అన్ని ఇన్ని కావని సామాన్యులు విమర్శిస్తున్నారు. పంచాయతీలో చెత్త సేకరించినందుకు వాహనాలను కూడా ప్రభుత్వం అందించినప్పటికీ ఎందుకు చెత్త సేకరణ కేంద్రానికి తరలించడంలో విప్లవమవుతున్నారు తెలియని పరిస్థితి ఏర్పడింది. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఏనాడు విచారించినట్లు దాఖలాలు లేకపోవడంతో పారిశుద్ధ కార్మికులకు మామూలుగా ఉన్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల మార్పుల వలన చెత్త వల్ల వస్తున్న కొత్త జబ్బులకు ప్రజల జోబీలు చిల్లులు పడుతున్నాయి.

పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా చెత్త సేకరణ కేంద్రం 2013 లో ఏర్పాటు చేసిన మాట వాస్తవమే అన్ని గతంలో కోసిన వర్షాలకు అక్కడ ఉన్న రేకులన్నీ పాడైపోయాయని వాటి తయారీ కోసం మేము పై అధికారులను కోరడం జరిగిందని, వీలైనంత త్వరగా చెత్త సేకరణ కేంద్రాన్ని తయారుచేసి ఆరుబయట చెత్త వేయకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# 4న జరిగే పడిపూజకు విచ్చేయండి

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి ఉత్సవ కమిటీ ఆహ్వానం



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని అయ్యప్ప నగర్ నందు వెలసిన శ్రీబాల అయ్యప్ప స్వామి ఆలయం నందు నవంబర్ 4వ తేదీన నిర్వహించనున్న పడి పూజకు హాజరు కావాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేరళ పురోహితులతో అత్యంత వైభవంగా ఈ పడిపూజ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.అదేవిధంగా ప్రతిరోజు ఆలయంలో ప్రత్యేక పూజలు,అయ్యప్ప మాలదారులకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు.దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్సవ కమిటీ ఎంతో పవిత్రంగా అయ్యప్ప స్వామి ఆలయంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కితాబునిచ్చారు.అదేవిధంగా పడిపూజకు తప్పక హాజరవుతానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అవినీతి కేంద్రంగా ఉపాధి హామీ

(మొదటి పేజీ తరువాయి)

**ఫీల్డ్ అసిస్టెంట్ పదవులకు భలే గిరాకి**

ఉపాధి హామీ పథకంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు పదవులకు గిరాకీ భారీగా ఉంది. రాజకీయ నాయకుల నుండి గ్రామాలలో ఉండే నాయకుల అనుచరుల వరకు ఫీల్డ్ అసిస్టెంట్ పదవులు మాకు కావాలంటే మాకు కావాలంటూ పైరవీలు చేయడం, గతంలో పనిచేస్తున్న వ్యక్తులను తీసివేసి తమ వారిని పెట్టుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తున్న మరి ఈ ఉద్యోగంలో ఉన్న మతలబు ఏమిటోనని పలువురు చర్చించుకుంటున్నారు. దీనికి తోడు చాలామంది ఫీల్డ్ అసిస్టెంట్లుగా గతంలో పనిచేస్తున్న వ్యక్తులను తీసివేయాలని ఎమ్మెల్యేలు మంత్రుల వద్దకు వెళ్లి,తమ వారిని పెట్టుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మరి ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం భారీగా గిరాకీ ఉండడం చూస్తుంటే మరి పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

**ఒక్కో మండలంపై ప్రత్యేక దృష్టి**

ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవగతవకలపై నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక దృష్టి సారించబోతుంది. ఇప్పటికే అనేక మండలాలకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్ల వివరాలు, వారు చేసిన అవకతవకలు సేకరించి అతి త్వరలో ప్రతిరోజు ఒక మండలం పరిధిలోని ఉపాధి హామీ పనులపై, ఉపాధి హామీ కూలీల హాజరుపై, జరిగిన అవినీతిపై ప్రత్యేక కథనాలు రాసేందుకు సిద్ధం సోమవారం నుండి ప్రతిరోజు అన్నమయ్య జిల్లాలోని ప్రతి మండలం యొక్క ఉపాధి హామీ పనులపై స్పష్టమైన ఆధారాలతో అవినీతిని నిరూపించబోతున్నాం.

# శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

## పాల్గొన్న అతికారి కృష్ణ



సిద్దవటం, మేజర్ న్యూస్ సిద్దవటం మండలం,మాధవరం-1 గ్రామ పంచాయతీ యస్.కె.ఆర్ నగర్ గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని ప్రతి ఏటా శివ పార్వతుల కళ్యాణం నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈరోజు శివపార్వతుల ఉత్సవ మూర్తులకు కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు .ఈ కళ్యాణ మహోత్సవంలో రాజంపేట నియోజక వర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి క్రిష్ణ పాల్గొని స్వామి వారికి పూల మాలలు వేసి కొబ్బరికాయ సమర్పించి దర్శించుకున్నారు. అనంతరం సీతారాములను దర్శించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కార్తీకమాసం శివ పార్వతుల కళ్యాణ వేడుకలో పాల్గొనడం సంతోషంగా వుందని అందరూ సుఖసంతోషాలతో వుండాలని భగవంతుని ప్రార్ధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గంజి సుబ్బరాయుడు, చలపాటి చంద్ర, సాధు వెంకటేశు, సుధా మురళి, దేరంగుల శ్రీకాంత్, మునగపాటి సుబ్బరాయుడు, శివకేశవులు, బాణాల హరి, సోమేష్, కొండయ్య, విజయ్, బాబీ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించిన బత్యాల



చిట్వేలి, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలం తిమ్మాయిపాలెం ఎస్టీ కాలనీ నందు నివసిస్తున్న గిరిజన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సొంత నిధులతో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాన్ని గురువారం నాడు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు సందర్శించి గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అవినీతి నిరోధానికై న్యాయ కోవిధుల ఫోరం ఏర్పాటు

## - మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : అవినీతి నిరోధక పోరులో భాగంగా అవినీతి రహిత సమాజం కోసం,అవినీతి నిరోధానికి న్యాయ కోవిదులతో కలసి సంబంధిత వేదికల ద్వారా అవినీతి నిరోధానికి పార్టీ లకతీతంగా సహాయ సహకారం అందించనుందని మాజీ ఎమ్మెల్సీ, కార్మిక నాయకుడు బి.నరేష్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ఈ న్యాయకోవిధుల ఫోరంను ప్రతి ఒక్కరికి అందు బాటులో ఉంటుందన్నారు. ఎవరైనా అవినీతిపరుల బారిన పడి ఇబ్బం దులు ఎదుర్కొంటుంటే వారికి ఫోరం అండగా ఉంటుందన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం అవినీతిని నిరోధించడమే ఈ ఫోరం లక్ష్యమన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)





జిల్లాలో రోడ్ల మరమ్మతు పనులు జరుగుతున్న తీరుతెన్నులను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రోడ్ల పనులకు సంబంధించి ఎక్కడైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పనులు పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. ముఖ్య మంత్రి ఆలోచనలకు అనుగుణంగా సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదా రులే లక్ష్యంగా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఆదేశించారు. రోడ్లమరమ్మతులకు సంబంధించి ముఖ్యమంత్రితో పాటు తామంతా ప్రతి వారం సమీక్షలు నిర్వహించడంతో పాటు, నిరంతర పర్యవేక్షణ చేస్తున్నా మన్నారు. గత 5 ఏళ్ళుగా ప్రజలు రోడ్లతో పడ్డ అవస్థలను గుర్తెరిగిన ప్రభుత్వం నేడు రోడ్ల మరమ్మతుల పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కాబట్టి అధికారులు కూడా మరింత సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని మంత్రి సూచించారు.

**మంత్రికి గజమాలతో ఘనస్వాగతం పలికిన టిడిపి జిల్లా అధ్యక్షులు**

నారావారిపల్లెలో ముఖ్యమంత్రి సోదరుడు దశదినకర్మ కార్యక్రమానికి హాజరయిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అక్కడి నుంచి నేరుగా అన్నమయ్య జిల్లా రాజంపేటకు వచ్చారు. రాజంపేటకు విచ్చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు గజమాలతో ఘనస్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి దృష్టికి రాజంపేట పార్ల మెంటులో నెలకొని ఉన్న అనేక సమస్యలను చమర్తి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. రాజంపేటలో సమస్యలపై దృష్టి సారించాలని,రహదారులపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని చమర్తి కోరారు.

# అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



వేముల, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం వేముల మండలం గొందిపల్లి గ్రామంలో టిడిపి కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి ఆహ్వానం మేరకు గురువారం అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో కార్యక్రమాలలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామస్తులు మైసూరారెడ్డి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఘన స్వాగతం పలికి పేద పండితులచే అభయ ఆంజనేయ స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని సత్కరించి ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందించారు. అనంతరం గ్రామస్తులతో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ సమస్య పరిష్కార మార్గానికి కృషి చేసే విధంగా తోడ్పాటు అందిస్తానని వారికి భరోసా కల్పించారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద తీర్థ కార్యక్రమాలను భక్తులకు అందజేశారు అనంతరం గ్రామోత్సవ కార్యక్రమాలను మేళ వాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ నాణ్యత పరీక్ష కేంద్రం తనిఖీ

## సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ





బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణ లోని ఇంటిగ్రేటెడ్ నాణ్యత పరీక్షా కేంద్రాన్ని గురువారం బద్వేల్సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిబ్బంది పనితీరు, పరికరాల వినియో గం, ఎరువుల, విత్తనాలు నాణ్యత పరీక్ష విధా నం, లక్ష్యాలు, ప్రగతి పై సమీక్షించడం జరిగిం ది.రైతుల నుండి సేవా నమూనాల సేకరణ, విశ్లేషణ సామర్థ్యం, లక్ష్యాలు గురించి ఆరా తీశారు.అవసరమైన రసాయనాలు లభ్యత, వినియోగం గురించి తెలుసుకోవడం జరిగింది. 20:20:0:13 ఎరువులో నత్రజని పోషక శాతం నిర్ధారణ ప్రోటోకాల్స్ గురించి క్షుణ్ణంగా పరిశీ లించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.రైతులు వారి విత్తనాలు ఎరువులు ఉచితంగా వినియోగానికి ముందు పరీక్షించి వాడుకుంటే అనవసర ఖర్చు, శ్రమ తగ్గుతుంది.కావున రైతు సోద రులు ఈ నాణ్యత పరీక్ష కేంద్రంను సద్వి నియొగం చేసుకోవాలని మనవి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గుడిమె అరుణ, రవీంద్ర రెడ్డి,వ్యవసాయ అధికారిణి బి. మాధురి పాల్గొన్నారు.

**రైతులకు ముసాయిదా చట్టం అవగాహన సదస్సు..!**

బద్వేల్ వ్యవసాయ అధికారి కార్యాలయం నందు సహాయ వ్యవసాయ సంచాలకులు గురువారం కౌలు రైతుల ముసాయిదా చట్టం పై అవగాహన సమావేశం నిర్వహించి రైతుల నుండి వారి సలహాలు సూచనలు స్వీకరించారు. కౌలు రైతుల ప్రయోజనాల పరిరక్షణ తోపాటు భూమి యజమానులకు కూడా ఇబ్బందులు, సమస్యలు లేకుండా చూడడం ఈ చట్టం ఉద్దేశ్యం అని పంట రుణాలు, పంట నష్టం పరిహారం, పంటల బీమా, విత్తనాలు పంపి నీ, ఎరువులు సరఫరా వంటి ప్రయోజనాలు కౌలు రైతుల కు వర్తింపుకు వెసులు బాటు చేయడం ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నెల పెన్షన్ ఒక రోజు ముందే పెంచన్ దారులకు అందజేస్తారు

## ఎంపిడిఓ మహబూబ్ బీ



కలసపాడు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు డిసెంబర్ నెల పెన్షన్ మొదటి తారీకు సెలవు రోజు అయినందున ఈ నెల చివరి రోజున పెన్షన్ లబ్ధిదారులకు అందించే బాధ్యత సచివాలయ సిబ్బంది చేపట్టాలని ఆదేశించినట్లు ఎంపీడీవో మహబూబ్ బీ గురువారం పత్రికలతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల సచివాలయ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఇంటికి వెళ్లి పెంచవ్ దారులందరికీ సక్రమంగా పంపిణీ చేసేందుకు వారి ఇంటి వద్దకు వెళ్లి లబ్ధిదారులకు సేవలు అందించాలని ఎంపీడీవో మహబూబ్ బీ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. పెన్షన్ పంపిణీలు ఎలాంటి అవకతవకలు జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలసపాడు ఎంపీడీవో మహబూబ్ పేర్కొన్నారు..

# మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మంచినీరు సకాలంలో విడుదల చేయాలి..!

## మున్సిపల్ కమిషనర్ పీవీ నరసింహారెడ్డి...




బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని నీటి సరఫరా చేయి సిబ్బంది మున్సిపాలిటీలోని ప్రజలకు సకాలంలో నీరు విడుదల చేయాలని సిబ్బందికి తెలిపారు, అదేవిధంగా పట్టణంలోని స్ట్రీట్ లైటింగ్ సిబ్బందికి నీరు సరఫరా చేసే సిబ్బందికి మున్సిపల్ కార్యాలయం నందు గురువారం మునిసిపల్ కమీషనర్ వి.వి. నరసింహారెడ్డి సిబ్బందికి పనితీరుపై పరు సూచనలు ఇచ్చాడు. సిబ్బందినీటి సరఫరాలో అవస రమైనమేర ఆ వార్డులకికి నీరువదిలి వృదా చేయకుండ తరువాత వార్డువారికి నీటి సరఫరా అయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు.నీటి సర ఫరాలో సమస్య ఎక్కడైన ఏర్పడితే తక్షణ మేపరిష్కారం చేయవలెను అని వారిని ఆదే శించారు.నీరు సరఫరా అయ్యే సమయంలో సిబ్బంది వార్డు పరిధిలో పర్యటించి వాటర్ లీకేజీ వల్ల నీరు వృధాగా పోతూ ఉంటే వెంటనే మరమ్మతు చేసి ప్రజలకి మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. సిబ్బం ది వార్డులలోనీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడేలా ప్రజలలో అవగాహన కల్పించేలా కృషిచేయాలన్నారు అదేవిధంగా మున్సిపాలి టీ అనుమతులు లేకుండా అక్రమంగా కుళాయి లు లనుఏర్పాటు చేసుకున్న వాటిని గుర్తించి వాటినిఅన్నీటిని డిసెంబర్ నెల 31 లోపు రెగ్యులర్చేయించాలని సిబ్బందిని అలాచే యించుకొని పక్షంలో కుళాయిలు వెంటనే తొలగించాలని సిబ్బందికి తెలిపారు. నీటి సరఫరా సిబ్బంది మరియు లైటింగ్ సిబ్బంది కూడా నిత్యం ప్రజలకు అందుబాటులో వుండా లన్నారు. మున్సిపాలిటీ పరిధిలో వర్కలు జరుగుతున్నప్పుడు తరచుగా నీటి పైప్ లైన్ డ్యామేజ్ జరిగి నీటి సరఫరాకు అంత రాయం కలుగుతుందిఅని.పురపాలక సంఘం పరిధిలో పనులుచేసేటప్పుడు వారు ఖచ్చితంగా పురపాలక సంఘం వారి అనుమతి తీసుకోవాలి అన్నారు.అనుమతులు లేకుండా ఎవరైనావర్క్ లు చేసేటప్పుడు పైప్ లైన్కు డ్యామేజ్ జరిగితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే ప్రజలందరు కూడా సకాలంలో నీటి పన్నులు తోపాటు అన్ని రకాల పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారుఎక్కడైనా నీటిసరఫరాలో అంత రాయం కలిగితే నేరుగా తమ దృష్టికి తీసుకొని రావాలనిఆయన తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పి.మహేష్,నీటి సరఫరా సిబ్బంది ,లైటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జునకు వైవీయూ డాక్టరేట్



కడప, వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ ఫిజిక్స్ శాఖ పరిశోధకులు డి.మల్లికా ర్జునకి విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.ఆ శాఖ సహా ఆచార్యులు డాక్టర్ ఎ అశోక్ కుమార్ పర్యవేక్షణలో "ఆర్గానిక్ డై ఇంటర్‌లేయర్‌ని ఉపయోగించి ఎన్-జిఈ ఆధా రిత సేంద్రీయ అకర్బన హెటెరోస్ట్రక్చర్ ఫాబ్రి కేషన్, క్యారెక్టరై జేషన్" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కె ఎస్ వి కృష్ణారావు ప్రకటించారు. డి.మల్లికార్జున రాసిన పరిశోధన వ్యాసాలు పలు జాతీయ జర్నల్స్లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ పొందిన ఆయనను వైవీయూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య. పి.పద్మ, ప్రధానాచార్యులు ఎస్.రఘునాథరెడ్డి, వైవియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయరామిరెడ్డి, ఆ కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, మిత్రులు అభినందించారు.

# మహిళల ఉజ్వల భవిష్యత్ కోసమే కిశోరి వికాసం

## మండల అభివృద్ధి అధికారి రఘురాం



వల్లూరు, మేజర్‌న్యూస్: వల్లూరు మండలంలోని స్థానిక శ్రీ శక్తి భవనంలో కిశోరి వికాసం గ్రామస్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమం ఎంపీడీవో రఘురాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ల వారిగా అధికారులు అందరూ పాల్గొన్నారు. ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ కిశోరి వికాసం బాలికల మహిళల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఆరోగ్యకరమైన సాధికార దిశగా వారు వేసే అడుగుకు చేయూత నివ్వాలని కోరారు బాలికల లో బాల్యం నుంచి యుక్త వయసు వరకు వివిధ దశలవారీగా వచ్చే మార్పులు సమస్యలపై అన్ని డిపార్ట్మెంట్ల వారిగా అవగాహన కల్పించి చైతన్య పరచాలని పేర్కొన్నారు అనంతరం సిడిపిఓ వసంత భాయ్ మాట్లాడుతూ మహిళా సంఘాలు అంగన్వాడి టీచర్లు కౌమార విద్యపై బాలికలకు సరియైన అవగాహనను కల్పించాలని గ్రామాలలో పిల్లలతో పాటు తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలన్నారు. తల్లిదండ్రులు సరియైన సంరక్షణ లేని వారికి ఉపాధి ఆరోగ్యం విద్య పోషణ రక్తహీనత తదితరాలపై వివరించాలని సూచించారు చిన్న పిల్లలు తెలియని వయసులో చేసే నేరాలు శిక్షలు బాల వివాహాలు జరగకుండా అడ్డుకోవడం యోగ శారీరక వ్యాయామం గురించి తెలియజేయాలి లైంగిక వేధింపులపై ఫోక్సో చట్టం ఎలా వర్తిస్తుంది. పిల్లలపై లైంగిక దాడులు జరిపితే ఎలా కంప్లైంట్ చేయాలి, వరకట్న వేధింపులు గృహహింస ఆర్టిక నేరాలు భూ తగాదాలు మహిళలు భరణం ఎలా పొందాలి తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఆర్ రాసమ్మ మాట్లాడుతూ పిల్లలకు తల్లి జన్మ ఇచ్చినప్పటి నుండి యుక్త వయసు వచ్చే వరకు మెడికల్ ఐసిడిఎస్ వైద్య సిబ్బంది డాక్టర్ మహిళలు సహాయపడాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఆర్ రాసమ్మ ,పార్వతి,ఏపీఎం పూర్ణిమ, సిహెచ్ఓ వేణుగోపాల్ రావు, సిడబ్ల్యూసి విజయ, మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ఔదార్యం చాటుకున్న డాక్టర్ రమణారెడ్డి




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పనిచేసే సామర్థ్యం లేని వికలాంగ తండ్రి, పిల్లల పేర్లు కూడా చెప్ప లేని అయోమయ తల్లి. లోకజ్ఞానం లేకపోవడం వల్ల వరుసగా పుట్టిన అయిదు మంది పిల్లలకు జన్మనిచ్చిన తల్లి. వివరాలిలా ఉన్నాయి..కడప జిల్లా కాశినాయన మండలంలోని నాయిని పల్లె గ్రామానికి చెందిన రవి, రత్నమ్మ దంపతుల దీన పరిస్థితి గురించి వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి తెలుసుకుని కుటుంబం మీద ఏ మాత్రం అవగాహన లేకపోవడం వల్ల అంతమంది పిల్లలకు జన్మనించడంతో పోరుమామిళ్ల పట్టణంలోని వెంకటేశ్వర ఆసుపత్రి వైద్యులు బోయిళ్ళ రమణారెడ్డిని సంప్రదించడం జరిగింది. విషయం తెలుసుకున్న డాక్టర్ రమణారెడ్డి తన సతీమణి డాక్టర్ సృజనరెడ్డిలు కలిసి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ఉచితంగా చేసి, మందులను అందించి తమ ఔదార్యం చాటుకున్నారు.ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక సమస్యల వలన ప్రభుత్వం ఇచ్చే రేషన్, వికలాంగ పెన్షన్ కూడా రావడం లేదన్నారు. గతంలో నిత్యావసర సరుకులు, బట్టలు, దుప్పట్లు అందచేశామన్నారు. ఆమె ఆరోగ్యం కుదుటపడేంత వరకు సహాయం చేస్తామన్నారు. ఆ కుటుంబా నికి అండగా డాక్టర్ రమణారెడ్డి కి, తోడుగా ఉన్న ఆశా కార్యకర్త దస్తగిరిమ్మకు రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని పులివెందుల పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం పులివెందులలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో వైఎస్ జగన్ క్యాంప్ కార్యాలయం లో జరిగిన జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి మరియు వైఎస్సార్సీపీ శ్రేణులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసిపి శ్రేణులు మాట్లాడుతూ... మహాత్మా జ్యోతి బా పూలే భారతీయ సామాజిక కార్యకర్త అని అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు అణగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించడం లో ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. విద్య లో పలు సంస్కరణ లకు శ్రీకారం చుట్టిన మహనీయుడని, స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పన కు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం

### మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలి

### తొలిసారి హాజరైన ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి





పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి తొలిసారి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో చేపట్టబోయే పనుల అజెండాను వినిపించారు .ఈ సందర్భంగా త్రాగునీటి సరఫరా, పైప్ లైన్లు ఏర్పాటు, వీధి దీపాల మరమ్మత్తులు పై చర్చ సాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ కలిసికట్టుగా పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.తాగునీరు సక్రమంగా అందడం లేదని, వీధి దీపాలు వెలగకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని, వైకాపా 5 సంవత్సరాల పాలనలో వీధిలైట్ల నిర్వహణ తీసుకోకుండా ఎందుకు ఉన్నారని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధికి తాను కూడా సహకరిస్తానన్నారు. పులివెందులలో అత్యవసర అభివృద్ధి పనులకు ఎంత నిధులు కావాలో తమకు తెలియజేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు .అలాగే ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో టిట్కో గృహాల కోసం లబ్ధిదారులు చెల్లించిన సొమ్మును వెంటనే వెనక్కి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు .దీంతో మున్సిపల్ చైర్మన్ టిట్కో గృహాల కోసం డబ్బులు చెల్లించిన లబ్ధిదారులు జగనన్న హౌసింగ్ కాలనీలో ఇండ్లు మంజూరైన దాంట్లో అమౌంట్ జమ చేయడం జరిగిందని, జగనన్న కాలనీలో ఇల్లు మంజూరు కాని వారికి ప్రభుత్వ అనుమతి ప్రకారం అందజేయడం జరుగుతుందని బదులిచ్చారు. అలాగే జగనన్న కాలనీలోని గృహాలు పూర్తి అయ్యేలా నిధులు తీసుకురావాలని చైర్మన్ ఎమ్మెల్సీను కోరారు.

**తన ఇంటికి రెండుసార్లు ఇంటి పన్ను చెల్లించా!**

పట్టణంలోని మున్సిపల్ బిల్ కలెక్టర్ లు చేతివాటం ప్రదర్శిస్తున్నారని తన ఇంటికే తాను రెండుసార్లు ఇంటి పన్ను చెల్లించానని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి బిల్ కలెక్టర్ ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి పన్ను చెల్లించాలి అని బిల్ కలెక్టర్ అడిగితే డబ్బు ఇచ్చానని కానీ దొంగ రసీదులు తనకు అందించి చెల్లించినట్లు చూపించారని ఆయన తెలిపారు. చేసేది ఏమీ లేక మరో బిల్ కలెక్టర్కు ఇంటి పన్ను చెల్లించానన్నారు. తననే మోసం చేశారని సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అని ఆయన అధికారులను ప్రశ్నించారు .

**తమ గ్రామంలో గృహాలకు డోర్ నెంబర్లు ఏర్పాటు చేయాలి :**

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో చాలా గృహాలకు డోర్ నెంబర్లు లేవని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన గృహాలకు డోర్ నెంబర్లు కేటాయించలేదని 30 వ వార్డు కౌన్సిలర్ బ్రాహ్మణ పల్లె మూలిమహేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు . తమ గ్రామం పై మున్సిపల్ అధికారులు చిన్నచూపు చూస్తున్నారని, వారికి అనుకూలంగా ఉన్నవారికి డోర్ నెంబర్లు కేటాయిస్తున్నారని కౌన్సిల్ సమావేశంలో తీవ్ర ఆసహనానికి గురి అయ్యారు. దీంతో కమిషనర్ కౌన్సిలర్ మధ్య తీవ్ర వాదోపవాదనులు జరిగాయి ఆ గ్రామంలో గ్రామ కంతం భూమిలో గృహాలు నిర్మించారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తానని కమిషనర్ రాముడు అతనికి హామీ ఇచ్చారు.

## ప్రత్యేకహోదాపై బిజెపిది పలాయన వాదం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదాపై బిజెపిది పలాయన వాదమని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మండిప డ్డారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకహోదా సంజీవిని, భిక్షకాదు, హక్కు అన్నారు. ప్రత్యేకహోదా మౌఖిక హామీ మాత్రమేన ని, రాతపూర్వక హామీ కాదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హైకోర్టులో వాదించ డం సిగ్గుచేటన్నారు. 2014 ఫిబ్రవరి 20వ తేదీ అప్పటి ప్రధాని మన్మో హన్ సింగ్ ఏపిలో ఐదేళ్ల పాటు ప్రత్యేకహోదా అమలు చేస్తామని ప్రకట నపై రాజ్యసభలో ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని తులసిరెడ్డి గుర్తు చేశారు. కేంద్ర మంత్రి వర్గం తీర్మానం చేసి అమలు చేయాలని ప్రణాళిక సంఘాన్ని ఆదేశించిందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే మరో ఐదేళ్లు పొడగిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. ఇప్పుడేమో రాత పూర్వక హామీ ఇవ్వలేదని సాకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. ప్రాంతీయ పార్టీలైన టిడిపి, జనసేన, వైకాపాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం శోచనీయమన్నారు. ఆ పార్టీలు బిజెపి చేతిలో కీలుబొమ్మలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేకహోదా రావాలి, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేకహోదా అమలు సాధ్యమని తులసిరెడ్డి అన్నారు.

## ఆదర్శప్రాయుడు జ్యోతిరావుపూలే

### ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో గురువారం జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని వేడుకలను కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డిఎల్ రవీంద్రారెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ వలి ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్ యూనిట్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశం భారతదేశం గర్వించదగ్గ మహోన్నత సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని సమాజంలో ఉన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు కృషిచేసిన మహనీయులని మహిళల విద్యకోసం ఎనలేని కృషి చేసిన మహనీయులని సమాజంలోని నేటి యువతకు ఆదర్శప్రాయులు జ్యోతి రావు పూలే అని ఇటువంటి మహనీయుల త్యాగ పుణ్యఫలితాల కారణంగా నేడు స్త్రీలు సమాజంలో విద్యను అభ్యసించి జ్ఞానవంతులుగా వెలుగొందుతున్నారని అటువంటి మహనీయులను ప్రతి పౌరుడు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జగన్,శారద ముడియం స్వప్న,బాలసుబ్బయ్య,తులసి,కుమారి, సందీప్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దుమ్ము ధూళితో రోగాల పాలవుతున్న పాదచారులు

పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరులోని ఎల్ బి యస్ రోడ్డు, చిత్తూరు రోడ్డులోని పాదచారులు దుమ్ము దూళితో రోగాల పాలు అవుతున్నారు. ఈ రెండు రోడ్లలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు గత సంవత్సరంగా జరుగుచున్నాయి. ఎల్‌బియస్ రోడ్ లోని అజంతా మిట్ట రైల్వే గేటు పంచాయతీ కార్యాలయం ఆర్టీసీ బస్టాండ్ వరకును, చిత్తూర్ రోడ్ లోని గాంధీ సర్కిల్ నుండి గ్రామీణ బ్యాంక్ రైల్వేగేట్ మోడల్ కాలనీ వరకు పనులు జరుగు తున్నా యి. వర్షాలు పడినప్పుడు బురదతోను ఎండ పడినప్పుడు దుమ్ము దులితోను రోడ్లు నిండి ఉండటంతో పాదచారులు నడవలేకపోవడం రోడ్డుపై వచ్చే వాహనాలు నుండి వెలువడే పొగ దుమ్ము ధూళి పీల్చేడం తో గుండె జబ్బులు వస్తున్నాయి దీనికి తోడు లెక్కలేనన్ని వాహనాలు రద్దీ కూడా ఎక్కువగా ఉన్నది. వ్యాపారస్తులు తమ దుకాణాలు ముందు కవర్ కట్టర్లు వేసుకుని వ్యాపారాలు చేస్తున్నారు. ఈ రెండు బ్రిడ్జిలు పూర్తి కావడానికి మరో సంవత్సరం వరకు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. రోడ్లకు ఇరువైపులా కాలువలు నిర్మాణాలు జరుగుచున్నాయి. ఎండలు వచ్చినప్పుడు కాంట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా జిల్లెడు పైపుతో రోడ్డుపై నీటిని వదులుతున్నారు అయితే ఈ నీరంతా యు గంటలోపే ఆవిరవుతున్నాయి. మన్ను ఎక్కువగా పేరుకుపోయినందున దుమ్ము ధూళి వ్యాప్తి చెందడంతో పాదచారులకు చిన్న పిల్లలకు గర్భిణీ స్త్రీలకు వృద్ధులకు ఎక్కువ శ్వాసకోశ వ్యాధులు గుండె కోశా వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. ఈ రోడ్లు పంచాయతీ పరిధిలో ఉన్నందున శ్రీ పర్ల ద్వారా రోడ్లను శుభ్రపరిస్తే శ్వాస కోశ వ్యాధులు కొంతవరకు తగ్గుతాయి ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి స్పందించాల్సి ఉంది.

# వృత్తి విద్యాకార్యక్రమాలపై ఆసక్తిని పెంచుకోవాలి




కలికిరి, మేజర్‌న్యూస్ : వృత్తి విద్యాకార్యక్రమాలపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని కలికిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద సూచించారు.గురువారం పాఠశాలలో 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పట్టణంలోని సనా సూపర్ మార్కెటును సందర్శించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ ఇండస్ట్రీయల్ విజిట్ లో భాగంగా తమ పాఠశాల విద్యార్థులు సనా సూపర్ మార్కెటును సందర్శించి వ్యాపార లావాదేవీలు ఎలా జరపాలని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.విద్యార్థులు విద్యతో పాటు వృత్తి విద్యా అంశాలపై అవగాహన పెంచుకోవాలని తద్వారా భవిష్యత్తులో వ్యాపార రంగంలో రాణించాలని కోరారు.తమ పాఠశాల విద్యార్థులను తరచూ ఇండస్ట్రీయల్ విజిటుకు తీసుకెళ్లడం ఆనవాయితీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఒకేషనల్ టీచర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ పూలే జీవితం భావితరాలకు ఆదర్శం



మదనపల్లె,మేజర్ న్యూస్ : బడుగు,బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ అన్నారు. గురువారం మహాత్మా జ్యోతి రావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక మదనపల్లి పట్టణం మార్కెట్‌యార్డ్ ఎదుట జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ భావితరా లకు స్ఫూర్తి ప్రదాత, సమాజంలో కులవివక్ష,అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు,బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో వెంకటరమణ, రామలింగయ్య, సుబ్రహ్మణ్యం, గురుమూర్తి, పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు ఎక్కడ...?




కురబలకోట,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కురబలకోట మండల ముఖ్యుల సమావేశం స్థానిక మదనపల్లి వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో జి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప పాల్గొని మాట్లాడుతూ కురబలకోట మండలంలో గత ప్రభుత్వంలో ప్రభుత్వ అసైన్మెంట్ డీకేటి భూములు అన్యాక్రాంతమయ్యాయని వాటిలో కొన్ని మిట్స్ కళాశాల సమీపంలో సర్వేనెంబర్-220 గతంలో రైతులు వద్ద నుండి దాదాపు 6 ఎకరాలు పైచిలుకు భూమిని కొనుగోలు చేసి హంద్రీ-నీవా కాలువకు ఫోను ఎకరా 80 సెంట్లుపైన మిగులు ఉండగా వాటిని అక్రమంగా లేఔట్ వేసి సొమ్ము చేసుకుని, అమాయకులకు విక్రయించారని కొన్ని సెటిల్మెంట్ భూములు పక్కన ఉన్నటువంటి అసైన్డ్ ల్యాండ్స్ సెటిల్మెంట్ నెంబర్లు వేసుకొని రిజిస్ట్రేషన్ చేస్తున్నారని, డీకేటి భూములను అవినీతి రెవెన్యూ అధికారులు అండదండలతో కోట్ల రూపాయల గడిస్తున్నారని వాటికి సంబంధించి కొన్ని సర్వే నెంబర్లను తారుమారు చేశారని, ఇసుక సిమెంటు స్టీలు ఇటుక ఉచితంగా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై విచారణ చేసి వాటిని ప్రభుత్వం స్వాధీన పరుచుకొని పేదలకు ఇళ్ల స్థలాలకు సాగు భూములు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సాంబశివ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బీకేఎంయు నాయకులు కిషోర్,భాగ్యలక్ష్మి,ఏఐటియుసి నాయకులు తిరుమల పాల్గొన్నారు.

# రామసముద్రం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌గా రవి



రామసము ద్రం మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా గురువారం బాధ్యతలు స్వీకరించిన యం.రవి, మదనపల్లి రీజినల్ మేనేజర్ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురంలో విధులు నిర్వహిస్తున్న యం. రవిని రామసముద్రం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌గా నిర్ధారించారు. ఈ సందర్భంగా మేనేజర్ యం.రవి మాట్లాడుతూ రామ సము ద్రం మండల ఖాతాదారులకు బ్యాంక్ సిబ్బంది అన్ని విధాల సహాయ సహకా రాలు అందిస్తానని మేనేజర్ పర్యవేక్షణ రైతులకు, డ్వాక్రా మహిళలకు లోన్లు కావాలనుకునేవారు నేరుగా బ్యాక్ మేనేజర్‌ని కలవచ్చని తెలిపారు. కార్య క్రమంలో రీజినల్ మేనేజర్ ప్రకాష్ రత్నంబాబు, గంగాధర్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందించిన పశు వైద్య అధికారులు

## సూర్య దినపత్రిక వార్తకు స్పందన



అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అనుంపల్లిగ్రామంలో వింత వ్యాధితో మేకల మృతి అనే శీర్షిక నా సూర్య పత్రికలో వార్తా ప్రచురితమైనది తక్షణమే పశు వైద్య అధికారిని భువనేశ్వరి అధ్యక్షతన ఆ గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామంలో ఉన్న మిగిలిన మేకలకు తక్షణమే వాటి కావలసిన జాగ్రత్తలను పెంపకందారులకు తెలియజేస్తూ టీకాలను కూడా వేయడం జరిగింది ఎవరికైనా జంతువులు ఏదైనా ప్రాబ్లం వచ్చినప్పుడు తమ దృష్టికి తేవాలని మీ గ్రామానికి గోపాల మిత్రులతో పాటు సచివాలయంలో కూడా పశు సంవర్ధక శాఖ అధికారి ఉంటారని వారికి సమాచారం అందిస్తే మీ జంతువులకు ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు చికిత్స చేయడానికి తమ ఎప్పుడు ముందుంటామని వారు తెలియజేశారు తక్షణమే స్పందించిన పశు వైద్య అధికారానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

# దళితుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్



వీరబల్లి, మేజర్‌న్యూస్: నా జాతి బిడ్డల కోసం ఎంతవరకైనా పోరాడు తానని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ బుధవారం తెలిపారు. ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఆదేశాల మేరకు ప్రతి మండలంలో నూతన కమిటీలు ఏర్పాటు చేసి మాదిగ జాతి ముద్దుబిడ్డల కోసం ఎన్నో పోరాటాలు ఎదుర్కొని తమ హక్కులు సాధిస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డి సురేషను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీలో నాకు స్థానం కల్పించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పీఎస్ అన్నమయ్య జిల్లా యువజన అధ్యక్షులు పెద్దపల్లి అశోక్ రామాపురం మండల అధ్యక్షులు శివశంకర్ ఉపాధ్యక్షులు సుబ్బారావు, కే వెంకటరమణ, నాగేశ్వరరావు దేవేంద్ర భీమయ్య రమణయ్య ఆంజనేయులు నాగార్జున పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల, దుష్ఫలితాలపై అవగాహన సదస్సు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం, కడప చెన్నై రహదారి, మాధవరం సమీపాన ఉన్న వాసవి ఫార్మసీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడటం వల్ల జరిగే అనర్థాల గురించి తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలను వినియోగించరాదని సూచించారు. మంచి సత్ప్రవర్తనతో చదువులపై దృష్టి సారిం చాలన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాల జోలికి పోతే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై అమీర్ ఖాన్ ప్రిన్సిపల్ ప్రదీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్యే నల్లారి కిషోర్ రెడ్డిని సత్కరించిన సిపిఐ నేత



కలికిరి మేజర్ న్యూస్ : పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్ గురువారం ఉదయం కలికిరిలో ఆయన నివాసంలో కలిసి శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో మన నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన మాట్లాడుతూ పీలేరు నియోజక వర్గంలో డయాలసిస్ సెంటర్ కలికిరిలో వంద పడకల హాస్పిటల్ లేనందున ప్రజలు, ఇబ్బందులు పడుతున్నారని చికిత్స కోసం దూర ప్రాంతాలకు పోవాల్సి వస్తుందని వాటిని కలికిరి, పీలేరు నియోజవర్గంలోనే ఏర్పాటు చేయాలని స్పీకర్‌ని కోరడం జరిగిందని దానితోపాటు జరికోన ప్రాజెక్టు నిధులు కేటాయిస్తే నియోజకవర్గంలోని ఆరు మండలాలకు త్రాగునీరు అందుతుందని దానితో పాటు అడివిపల్లి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తి చేస్తే దాదాపు పీలేరు నియోజకవర్గంలో 82,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని ఇంత పెద్ద మొత్తంలో ఇన్ని ఎకరాలకు సాగునీరు అందడం చిన్న విషయం కాదని కచ్చితంగా ముఖ్యమంత్రి ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించి ఆ పనులు పూర్తి చేసేదందుకు సహాయం చేయాలని కోరడాన్ని ప్రశంసిస్తూ అభినందించడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ అది నా బాధ్యతని కచ్చితంగా పీలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుబ్బా శ్రీకాంత్ బాబు పాల్గొన్నారు.

# 12 మంది ఎర్ర చందనం దొంగలు అరెస్ట్

## 20 దుంగలు, కారు స్వాధీనం ... వీటి విలువ రూ. 17.50 లక్షలు...

## మీడియా సమావేశంలో డిఎస్పి కృష్ణమోహన్



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: 12 మంది ఎర్ర దొంగలను అరెస్టు చేసినట్లు డిఎస్పి కృష్ణమోహన్ తెలిపారు. గురువారం డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు రూరల్ సీఐ వరప్రసాద్ వీరబల్లి గడికోట మార్గంలోని ఈడిగపల్లె రిజర్వు ఫారెస్ట్ లో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న 20 ఎర్రచందనం దుంగలను, 12 మంది ఎర్ర కూలీలను అరెస్టు చేసినట్టు ఆయన తెలిపారు. వీటితోపాటు ఒక ఇన్నోవా కారును కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. 20 ఎర్రచందనం దుంగల విలువ రూ. 8.50 లక్షలు, ఇన్నోవా కారు విలువ రూ. 9 లక్షలు ఉన్నట్లు ఆయన తెలి పారు. పట్టుబడ్డ వారిలో కడప జిల్లా ప్రొద్దుటూరు చెందిన లతీఫ్‌భాష కాగా, మిగిలిన వారం దరూ తమిళనాడు రాష్ట్రం వేలూరుకి చెందిన బలరామన్, బాబు, దొరై స్వామి, నాగరాజు, కుమరేషన్, శాంతకుమార్, గోవిందరాజు, రామ స్వామి, శివరాజ్, రామచంద్రన్ ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు అని తెలిపారు. ఎర్ర దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన రూరల్ సీఐ వర ప్రసాద్, వీరబల్లి ఎస్ఐ మోహన్‌నాయక్, సంబేపల్లి ఎస్ఐ భక్తవత్సలం, సుండుపల్లి ఎస్ఐ శ్రీనివాసులు, సానిపాయ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రజిని, రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ అధికారి మురళీధర్ రెడ్డి లను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అభినందించినట్లు ఆయన తెలిపారు.

# మంత్రి జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సబ్ కలెక్టర్



రాజంపేట, మేజర్‌న్యూస్ రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని రాజంపేట లోని రహదారులు భవనాలశాఖ అతిథి గృహంలో రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా దేవి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, కడప జిల్లా పర్యటనలో భాగంగా రాజంపేట మీదుగా వెళుతూ ఆర్ అండ్ బి అతిథి గృహంలో రహదారుల మరమ్మత్తు పనులపై రహదారులు, భవనాల శాఖ అధికారులతో సమీక్ష సందర్భంగా రాజంపేట సబ్ కలెక్టర్ మంత్రినీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు, రాజంపేట సబ్ కలెక్టర్‌తో రహదారుల మరమ్మత్తు పనులు, అంశాలపై చర్చించారు.

# గుంతకల్ డివిజన్ డిఆర్‌యుసిసి సభ్యులుగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి

## వరుసగా రెండవ సారి ఎన్నిక ...గతంలో చేసిన పనితీరుకు నిదర్శనం

## ఎంపీ మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెల్పిన తల్లెం

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్ వరుసగా రెండవసారి గుంతకల్ డివిజన్ డి ఆర్ యు సి సి సభ్యులుగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఎన్నికయ్యారు. వైసీపీ ప్రభుత్వంలో కూడా తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఇదే పదవిలో కొనసాగుతూ అనేక రైల్వే సమస్యలను, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. గతంలోనే ఈయన పనితీరుకు అనేక ప్రశంసలు కూడా అందుకున్నారు. రెండవసారి కళ్లెం భరత్ కుమార్ రెడ్డి నియామకానికి సహకరించిన రాజంపేట ఎంపీ మిథన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ చిత్తశుద్ధితో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గుంతకల్ డివిజన్ రైల్వే ఉన్నతాధికారులు నన్ను రెండవసారి ఎన్నిక చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారని, రెండవ సారి నాపై నమ్మకం ఉంచి నేను వినియోగదారులకు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని నాకు ఈ పదవి రావడానికి కారణమైన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అలాగే రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథరెడ్డి కి, మాజీ శాసనసభ్యులు, వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొరమట్ల శ్రీనివాసులు కి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, నన్ను ఎంతగానో ఆదరించిన రైల్వేకోడూరు నియోజక



వర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో కూడా రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు, రైల్వే శాఖ వినియోగదారులకు, తన వెంట ఉన్న ప్రతి ఒక్కరికి తన శాయ శక్తుల చిత్తశుద్ధితో పనిచేసే మంచి పేరు తీసుకువస్తానని, ముఖ్యంగా తనకిచ్చిన పదవికి ఎటువంటి మచ్చ లేకుండా ఒక పర్యాయం బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిం చానని అనుకుంటున్నానని, రెండవసారి అంతకంటే ఎక్కువగా ప్రజలకు సేవలు చేసే భాగ్యం లభిస్తుందని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ బోనాసి వెంకటసుబ్బయ్య, గుని శెట్టి రమేష్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఆర్టిపిపిలో కొనసాగుతున్న పోలీసుల పహారా

## తాడపత్రి నుంచి వచ్చిన లారీలు నిలుపుదల



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో (ఆర్టీపీపీ) ఫ్లయాస్ రవాణాపై గత రెండు రోజుల నుంచి ఉత్కంఠ నెలకొంది. గురువారం ఉదయం నుంచి పోలీసుల బలగాలు ఆర్టీపీపీని మొహరించాయి. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గీ యుల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. ఆర్టీపీపీ నుంచి ప్లైయాస్ సరఫరాను మా లారీలకు లోడింగ్ చేయాలని లేదంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని జెసి ప్రభాకర్ రెడ్డి కడప జిల్లా ఎస్పీకి లేఖను రాశారు. కానీ ఆర్టీపీపీలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గీయులు జెసి ప్రభాకర్ రెడ్డినీ పాత బకాయిలను చెల్లించి ఫ్లయాస్ సరఫరాలో 50 శాతం వాటా ఇవ్వాలని ఎమ్మెల్యే ఆది వర్గీయులు పట్టుబట్టారు. దీంతో సమస్య తీవ్రమైంది ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు కోసం డిఎస్పీ వెంకటేశ్వరరావు అధ్వర్యంలో ఆర్టీపీపీ పోలీసుల బలగాలు మోహరించారు. ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

# మహిళా అభ్యున్నతికి కృషి చేసిన మహా గొప్ప సంఘ సంస్కర్త పూలే ..!

## పూలేని ఆదర్శంగా తీసుకోవాలి బద్వేల్ ఎమ్మెల్యే డా.సుధా



బద్వేల్, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతి రావు పూలే గారి 134వ వర్ధంతిని సందర్భముగా గురువారం బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డు లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా. దాసరి సుధ, పలువురు వైసీపీ నాయకులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో మహిళా అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప సంఘ్ సంస్కర్త మహాత్మ జ్యోతి రావుపూలే అని ఆమె కొనియాడారు. భారత దేశంలో తొలిసారిగా బాలికల భవిష్యత్తులో అభివృద్ధి చెందాలని మొదటి సారిగా బాలికల విద్యకోసం పాఠశాల స్థాపించారుని, అణగారిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని వారి మహిళల అభివృద్ధి హక్కుల కోసం పోరాడడన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సగర విభాగం అధ్యక్షులు బంగారు శీనయ్య, మున్సిపాలిటీ వైసిపిపార్టీ అధ్య క్షుడు సుందర రామి రెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దా రెడ్డి సీనియర్ నాయకులు బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త పుత్త శ్రీరాములు, కేశవ రెడ్డి,కౌన్సిలర్స్ రమేష్ బాబు, అనిల్,వార్డు ఇన్చార్జి లు చేన్న కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

# పులివెందుల అభివృద్ధి శూన్యం

(మొదటి పేజీ తరువాయి)

నివాసానికి సంబంధించిన ఇంటి పన్ను 6300 రూపాయలు బిల్ కలెక్టర్కు కడితే అతను కట్టకుండా ఎగ్గొట్టడం జరిగిందన్నారు. మున్సిపల్ సమావేశంలో అడిగితే అందరూ మాకు తెలియదని సమాధానం చెబుతున్నారు తప్ప ఎలాంటి చర్యలు లేవని ఆయన అన్నారు. పట్టణములో ఎక్కడ చూసినా కూడా వీధిలైట్ల సమస్య ఉందన్నారు. జూన్ 12వ తారీకు వరకు పట్టణంలో బ్రహ్మాండంగా లైట్లు వెలిగేవని 13వ తేదీ నుండి వెలగకుండా పోవడానికి కారణమేమిటిని ఆయన ప్రశ్నించారు. ఇంటి పన్నుల, కాంప్లెక్స్ గదుల బాడుగల వసూళ్లలో అవకతవకలు చాలా జరుగుతున్నాయని అనుమానంగా ఉందన్నారు. గృహ యజమానులు ఇంటి పన్ను కట్టేటప్పుడు బిల్లు కలెక్టర్ ఇచ్చే బిల్లులు ఒరిజినలా కాదా చూసుకోవాలన్నారు. టిట్కో ఇళ్లకు సంబంధించి2018, 2019 డబ్బులు చెల్లిస్తే ఆ డబ్బులు ఇవ్వకుండా లబ్ధిదారులను తిప్పుకుంటున్నారన్నారు. మున్సిపాలిటీలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే ఆ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు కూడా ఇప్పించేందుకు కృషి చేస్తా అన్నారు. పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పీలేరు సర్పంచుల మాటలు విని రోడ్డున పడ్డ కార్యదర్శులు

పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ షేక్ హబీబ్ భాషా, ఉపసర్పంచ్ షేక్ జీనత్ షఫీ మాటలు విని వారిచ్చిన డబ్బుకు కక్కుర్తి పడి జె ఎల్ ఆర్ వరప్రసాద్, కే రెడ్డి ప్రసాద్ రెడ్డి, ఎస్ గఫూర్ సాహెబ్ అనే కార్యదర్శులు సస్పెండ్ కావడంతో వారితోపాటు వారి కుటుంబాలు వీధిన పడ్డాయి. మూడు సంవత్సరాలకు మునుపు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పీలేరులో జరిగిన ఎన్నికల లో షేక్ హబీబ్ భాషా అనే వ్యక్తి ఏకపక్షంగా సర్పంచ్ గా ఎన్నికయ్యారు. అప్పట్లో వైసిపి అధికారంలో ఉన్నందున అధికార దుర్వినియోగంతో సర్పంచ్ , ఉప సర్పంచ్ లు హబీబ్ భాషా, జీనత్ షఫీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పట్లో జె ఎల్ ఆర్ వరప్రసాద్ కార్యదర్శిగా ఉన్నారు. వీరిద్దరూ కుమ్మక్కై ప్రజాధనాన్ని దిగమింగారు. ఈయన చిత్తూరు జిల్లాలోని సదుం మండలానికి ఈవోపీఆర్డిగా బదిలీ అయ్యారు. వాల్మీకిపురం పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ పని చేస్తున్న కే రెడ్డి ప్రసాద్ రెడ్డి పీలేరు ఇన్చార్జ్ కార్యదర్శిగా వచ్చారు. ఇతను కూడా హబీబ్ భాషా తో చేతులు కలిపి అందినంత దోచేశారు . సర్పంచ్ హబీబ్ భాష కొన్ని నెలలపాటు సెలవు పై వెళ్లడంతో షేక్ జీనత్ షఫీ ఇంచార్జ్ సర్పంచ్ గా ఉన్నారు. కే రెడ్డి ప్రసాద్ రెడ్డి మళ్లీ వాల్మీకిపురం పంచాయతీ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో షేక్ గఫూర్ సాహెబ్ కార్యదర్శిగా వచ్చారు. ఇతను జీనత్ షఫీతో చేతులు కలిపి అందినంత దోచేశారు. మూడు సంవత్సరాల కాలంలో ఐదు మంది కలిసి సుమారు కోటి రూపాయలు పంచుకున్నారు. ఈ విషయం స్థానికులకు తెలిసిన పట్టించుకోలేదు. ఇదే కాకుండా స్వీపర్లకు, వాటర్ మ్యాన్లకు , ఎలక్ట్రిషన్లు లకు ప్రతి సంవత్సరం పంపిణీ చేసే బట్టలు సబ్బులు, నూనెలు, ఇతర వస్తువుల్లో కూడా కమిషన్లు తీసుకున్నారు. నీటి సరఫరా పైపులులో , బోర్ లో దింపే మోటర్లు, బల్బులు, వైర్లు, శానిటేషన్ వస్తువులు అయినా బ్లీచింగ్ ,సున్నము, వాహనాలు మరమత్తు చేయించడానికి వాహనాలకు వాడే డీజిల్, పెట్రోల్లో కూడా అవినీతికి పాల్పడ్డారు. ఈ విషయం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి తెలిసి ఆయన ధైర్యంతో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందించి ఏడు మంది ఆడిట్ అధికారులను నియమించారు. వారు 20 రోజులు పాటు ఆడిట్ జరిపి పంచాయతీ నిధులు దుర్వినియోగమైనట్టు ధ్రువీకరించి జిల్లా కలెక్టర్ కు నివేదికను పంపారు. నివేదిక అందుకున్న కలెక్టర్ జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రెడ్డి ప్రసాద్ ను సస్పెండ్ చేశారు. ఈవోపీఆర్డీగా పని చేస్తున్న జే ఎల్ ఆర్ వరప్రసాద్, కార్యదర్శిగా పనిచేస్తున్న షేక్ గఫూర్ సాహెబ్ పై చర్యలు తీసుకునుటకు పంచాయతీరాజ్ కమిషనర్ కు నివేదికను పంపించారు. ఆ తరువాత పై ఇద్దరిని పంచాయతీరాజ్ కమిషనర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు పంపారు. ఇద్దరు సర్పంచులు మాటలు విని దురాశకు పోయిన కారణంగా ముగ్గురు కార్యదర్శులు వారి కుటుంబాలు వీధిన పడ్డాయి. మళ్లీ వీరికి విధుల్లోకి తీసుకునే అంతవరకు జీతాలు రావు. షేక్ హబీబ్ బాషా , షేక్ జీనత్ షఫీ లకు చెక్ పవర్ రద్దు చేశారు. ఐదు మంది కలిసి సుమారు కోటి రూపాయలు ప్రజాధనాన్ని దిగ మింగిన నేపథ్యంలో వాటిని ఎలా రాబట్టాలి అనే మీ మాంశలో ఉన్నారు. ఇద్దరు సర్పంచులకు కోట్లల విలువచేసే కళ్యాణ మండపలు ,ప్లాట్లు ఇతర వ్యాపారాలు ఉన్నాయి. కార్యదర్శుల ఆస్తులు వివరాలు సేకరిస్తున్నారు. సర్పంచ్ లు ఇద్దరిపై రెవిన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేసి నగదును రాబట్టే ప్రయత్నం ఉన్నట్లు తెలిసింది.

# డిసెంబర్ 5న ఎన్నికల ప్రకటన

## 8న నీటి వినియోగదారుల/సాగునీటి సంఘాల ఎన్నికలు

కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్: జిల్లాలో ప్రశాంత వాతా వరణంలో సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా సాగునీటి వినియోగ దారుల సంఘ ఎన్నికలపై జిల్లా నీటి వనరుల శాఖ మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని వంద ఎకరాలకు పైబడి ఆయకట్టు కలిగిన 167 చెరువులకు సంబంధించి డిసెంబర్ 8న నీటివినియోగదారుల/సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తార న్నారు. డిసెంబరు 5వ తేది నాడు సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రకటన వెలువడు తుందన్నారు. డిసెంబరు 8వ తేదీ నాడు ఒకే రోజు పూర్తి ఎన్నికల ప్రక్రియ ఉంటుందన్నారు. ఇందులో నామినేషన్లు ప్రక్రియ 6 మంది ప్రాదేశిక సభ్యుల, అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలను పార్టీలకతీతంగా సుహృద్భావ వాతావరణంలో వీలైనంత వరకు ఏకగ్రీవ తీర్మనాలతో జరపాలని ప్రభుత్వం భావిస్తుందని ఆ మేరకు జిల్లాలో కూడా పటిష్టంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఎన్నిక అనంతరం సదరు సాగునీటి సంఘాల ద్వారా రైతులు తమ చెరువులను తామే ప్రభుత్వ సహకా రంతో నిర్వహించుకోగలుగు తారని చెప్పారు. ప్రతి సాగునీటి సంఘంలో 6 మంది ప్రాదేశిక సభ్యులు ఎన్నికవుతారు. ఆ 6 మంది ప్రాదేశిక సభ్యుల నుంచే ఒక అధ్యక్షులు మరియు ఒక ఉపాధ్యక్షులు ఎన్నిక కాబడతారన్నారు. ఈ ఎన్నికలలో పోటీ చేయడానికి స్థానిక సంస్థల ఎన్నికలకు కావలసిన అన్ని సాదారణ అర్హతలతో బాటు 1432 ఫస్లీ వరకూ నీటి తీరువా చెల్లించిన రైతులు మాత్రమే అర్హులని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స లో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, సబ్ కలెక్టర్లు ఆర్డీవో, తాసిల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో డిసిహెచ్ఓ విచారణ

## డిసిహెచ్ఓ ను చుట్టుముట్టిన జనం ...రాత్రి వరకు కొనసాగుతున్న విచారణ





తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య పై కొందరు డాక్టర్లు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం ఆయన మెడికల్ ఆఫీసర్ ను డిప్యూటేషన్ పంపడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్కు తంబళ్లపల్లె నుండి పెద్ద ఎత్తున ప్రజలు రాయచోటికి వెళ్లి మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్యను రీబ్యాక్ చేయాలని కోరారు. ఈ సమస్యపై స్పందించిన కలెక్టర్ ఆసుపత్రిలో జరుగు తున్న తతంగం పై డిసిహెచ్ ఎస్ డేవిడ్ సుకుమార్ ఆధ్వర్యంలో ముగ్గురు సభ్యుల కమిటీ తో విచారణకు ఆదేశించారు. గురువారం డిసిహెచ్ఎస్ డేవిడ్ సుకుమార్, పీలేరు మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, రాయచోటి డాక్టర్ వెంకట శివ లు విచారణ నిమిత్తం వచ్చారు. విషయం తెలుసుకున్న పలువురు నాయ కులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్థానికంగా కాపురం ఉండి సేవ చేస్తున్న వెంకట్రామయ్య ను ఎందుకు బదిలీ చేయాల్సి వచ్చిందని నిలదీశారు. స్థానిక ప్రజలు ఎవరు ఫిర్యాదు చేయకపోయినా ఆసుపత్రికి సకాలంలో హాజరుకాని కొందరు డాక్టర్లు ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టారని వెంటనే నిస్వార్థంగా పనిచేస్తున్న వెంకటరామయ్యను తంబళ్లపల్లెలో నియమించాలని పట్టుపట్టారు. విచారణ అధికారులు వారికి సర్ది చెప్పి పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేది కలు కలెక్టర్కు పంపుతామని తుది నిర్ణయం కలెక్టర్ తీసుకుంటారని చెప్పారు. అనంతరం విచారణ కమిటీ సభ్యులు హాజరైన రాజకీయ నాయకులు, ప్రజలు, ప్రజా సంఘాలు, ఎమ్మార్పీఎస్ సభ్యులతో విచారణ చేసి వారిచ్చిన సందేశాన్ని నిక్షిప్తం చేశారు. అనంతరం ఆసుపత్రిలోని డాక్టర్లు, నర్సులు, ఆఫీస్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది తో ఒక్కరొక్కరిని విడివిడిగా నిష్పక్షపాతంగా విచారణ కొనసాగించారు. ఈ విచారణలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మాజీ సర్పంచులు ఉత్తమ రెడ్డి, బేరి శ్రీనివాసులు, మాజీ ఆస్పత్రి కమిటీ సభ్యురాలు సిద్ధమ్మ, కృష్ణమూర్తి నాయుడు, మాజీ మల్లయ్య కొండ చైర్మన్ గంగుల్ రెడ్డి, ఆనంద్, ఎమ్మార్పీఎస్ నాయకులు వేట మల్లికార్జున, వెంకటప్ప లు స్థానికంగా పనిచేసే హెడ్ నర్స్ ఆసుపత్రిలోనే కాపురం పెట్టి సిబ్బంది చేత వెట్టి చాకిరి చేయించుకోవడమే కాక ఆసుపత్రిలోని బీరువాలు చివరకు పూల కుండీలు, ఫినాయిల్, చీపుర్లు సైతం చెన్నై రాష్ట్రంలోని తన సొంత గృహానికి తరలించినట్లు ఫిర్యాదు చేశారు. మెడికల్ ఆఫీసర్ గా వెంకట్రామయ్య బాధ్యతలు తీసుకున్న వెంటనే ఆ హెడ్నర్స్ పనితీరుపై ఆక్షేపించి ఆసుపత్రిలో లేకుండా పంపించారు. అదేవిధంగా డాక్టర్లు రోగులకు వైద్య సేవలు అందించినా ఆ హెడ్నర్స్ రోగుల పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు కమిటీకి నివేదించారు. ఈమెకు స్థానికంగా కాపురము లేని కొందరు డాక్టర్లు పరోక్షంగా సహకరించి కావాలని లేనిపోని ఆరోపణలతో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం అన్ని వర్గాలకు చెందిన జనం ఓవైపు విచారణ జరుగుతుండగా మరోవైపు ఆసుపత్రి ఎదుట తమ నిరసన వ్యక్తం చేశారు. అయితే మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్యకు వ్యతిరేకంగా ఒక్కరు కూడా కమిటీ ఎదుట చెప్పకపోవడం విశేషం. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ రాత్రి 7 గంటలకు సైతం పూర్తి కాక విచారణ కొనసాగుతూనే ఉంది. తంబళ్లపల్లె టిఎన్ కుటుంబం ఐదు దశాబ్దాల క్రితం స్థానిక నిరుపేద ప్రజల సౌకర్యం కోసం సొంత స్థలం విరాళమిచ్చి ఆసుపత్రి మంజూరు చేయించి సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డిని పిలిపించి ప్రారంభించారు. అలాంటి ఆసుపత్రిలో తమ స్వార్థం కోసం అసత్య ఆరోపణలు చేసి గతంలో డాక్టర్ కులాయప్ప స్థానికంగా ఉండి పనిచేసే స్ఫూర్తితో నేడు స్థానికంగా ఉండి పనిచేసే అధికారులను పంపించాలని చూడడం ఎంతవరకు సమంజసమని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా గురువారం చేస్తున్న నిష్పక్షపాతంగా చేస్తున్న విచారణ పై జిల్లా కలెక్టర్ ఏం తీసుకుంటారో స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# సిఐ తల్లిని హత్య కేసులో నిందితుడు అరెస్ట్

## - మీడియా ముందు ప్రవేశ పెట్టిన పోలీసులు



మదనపల్లె, మేజర్న్యూస్ : రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన ధర్మవరం సీఐ నాగేంద్ర తల్లి స్వర్ణ కుమారి హత్య కేసులో ఏ2 ముద్దాయి అనిల్ ని అరెస్టు చేసినట్లు మదనపల్లె తాలుక సీఐ కళా వెంకటరమణ తెలిపారు. గురువారం సాయంత్రం సీఐ మీడియాతో మాట్లాడుతూ మదనపల్లె పట్టణం, నీరుగట్టు వారిపల్లిలో ఈ సెప్టెంబర్ 28న మండలం లోని కోళ్లబైలు గ్రామం, జగన్ కాలనీలో కాపురముండే వెంకటేష్,నీరుగట్టువారి పల్లె గజ్జలకుంటలో ఉండే అనిల్తో కలసి బంగారు నగల కోసం అనిల్ ఇంట్లోనే మంత్రాల నెపంతో ఆరోగ్యం బాగుచేయిస్తామని ఇనుప రాడ్డుతో తలపై మోది దారుణంగా స్వర్ణ కుమారిని హత్య చేశారు. ఈ కేసులో వెంకటేష్ ను ఇప్పటికే అరెస్ట్ చేయగా,పోలీసులకు దొరక కుండా పరారీలో ఉన్న అనిల్ ములకలచెరువు వద్ద ఈనెల 24న విషం తాగి ఆత్మ హత్యా యత్నానికి పాల్పడ్డాడు. 108 సిబ్బంది బాధితుడిని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడంతో ప్రాణపాయం తప్పి కోలుకున్నాడు. అనిల్ను గురువారం సాయంత్రం మదనపల్లె తాలూకా పోలీసులు అరెస్ట్ చేశారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల జాగ్రత్తలు పాటించాలి




రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లా డుతూ ఎయిడ్స్ వ్యాధి సోక కుండా యువత జాగ్రత్తలు వహించాలని, ఎయిడ్స్ వ్యాది గ్రస్తుల పట్ల వివక్షత చూపరాదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి అన్నారు. డాక్టర్ సుబ్రమణ్య రాజు మాట్లాడుతూ యువత ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మార్గోపల్లి సచివాలయ సిబ్బందికి మాజీ ముఖ్యమంత్రిపై తరగతి ప్రేమ

చిట్వేలి మేజర్న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రభు త్వం మారి ఆరు నెలలకు వస్తున్నప్పటికీ కొంతమంది అధికారులకు ముఖ్య మంత్రి జగన్ మీద ఉన్న ప్రేమ పోవడం లేదని మార్గప వైఎస్ఆర్ క్లినిక్ సెంట ర్లో ఇప్పటికి కూడా జగన్ బొమ్మ దర్శనమిస్తుండడంతో విమర్శలు వెల్లువెత్తు తున్నాయి సచివాలయం పైన కూడా పూర్తిగా ముఖ్యమంత్రి బొమ్మను తొలగిం చుకుపోవడం తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఆరు నెలల గడుస్తున్నప్పటికీ కూడా ఇలాంటి సంఘటనలు కన పడుతూ ఉండడం మండల అధికారుల నిర్లక్ష్యమా లేక సచి వాలయ అధికారుల ప్రేమ అర్థం కావడం లేదని ప్రజల తీవ్రస్థాయిలో విమర్శి స్తున్నారు తక్షణమే మండల స్థాయి ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ప్రోటోకాల్ ప్రకారము నిర్ణయాలు తీసుకోవాలని వారి కోరుచున్నారు

# పందుల బెడద నుంచి ప్రజలకు ఉపశమనం



వీరబల్లి, మేజర్ న్యూస్ మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో పందుల స్వేర విహారం అన్ని వర్గాలకు నష్టం వాటిల్లడంతో పూర్తి స్థాయిలో అధికారులకు ప్రజాప్రతినిధులకు నిరసన సెగ తగలడంతో ఎట్టకేలకు అధికారులు పందుల పెంపకం దారులపై గట్టి చర్యలు తీసుకోవడంతో గ్రామాల్లోన పందులను పట్టుకుని వెళ్లడం జరిగింది. దీంతో ప్రజలకు ఓరకంగా ఉపశమనం కలిగింది. ముఖ్యంగా పందుల విహారంతో రైతులు సాగుచేసిన పంటలకు నష్టం కలిగించడంతోపాటు, వీధులలోని చిన్నపిల్లలు ,వృద్ధులపై దాడి చేసిన ఘటనలు కోకొల్లలు. ఇటీవల పిచ్చుగుంట్లపల్లి లోని వృద్ధురాలిపై ఓ పిల్లల పంది దాడి చేయడంతో వృద్ధురాలు గాయాలకు కాగా ఆసుపత్రి పాలైంది. వీధుల్లో పందులు సంచరించడంతో ఇళ్ళ ముందున్న పూల చెట్లను కొరికి వేయడం, పశువుల కోసం సాగుచేపశువుల కోసం సాగుచేసిన పశు గ్రాసం పూర్తిస్థాయిలో పాడు చేయడం, వరి పొలాల్లో పూర్తిస్థాయిలో చేతికి వచ్చిన పంటను కొరికి వేయడం ,ఇళ్లకు దగ్గరలో ఉన్న మురికి కుంటలతో పడుకొని ఉండడం, ఇంటిముందు ,చుట్టు పరిసర ప్రాంతాల్లో సంచరించే కోళ్లు, కోడి పిల్లలను పందులను తినేయడం మామూలు అయిపోయింది. ముఖ్యంగా వర్షాకాలం కావడంతో రోగాలను బారిన పడతామని భయంతో పలుమార్లు గ్రామ ప్రజలు అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయితే అధికారులు పందుల యజమానులను సమావేశపరిచి వారికి ఎంత చెప్పినా కూడా తల ఊపడం తప్ప ఎటువంటి జాగ్రత్తలు తీసుకుని వారు కాదు .ఒకవేళ అధికారులు గట్టి చర్యలు తీసుకొని పందులను పట్టించి వేరే జిల్లాలకు తరలించాలని విధంగా పనులు చేపడితే అవి గ్రామం దాటిన వెంటనే మళ్ళీ పక్క గ్రామాల్లోకి వదిలే విధంగా పందులు యజమానులు ప్రజాప్రతినిధులు సహాయం తీసుకోవడం పరిపాటిగా మారింది.ఒకవేళ పంటలు దెబ్బతిన్న రైతులు ఆవేశంతో, ఆగ్రహంతో పందులు యజమానుల ఇళ్ల వద్దకు వెళ్లి చెప్పినా కూడా ఆ పందులు మావి కావు అంటే మావి కాదని ఒకరిపై ఒకరు చెప్పుకోవడం జరుగుతుంది. అటు అధికారులను, ఇటు రైతులను, ఇంకో విధంగా ప్రజాప్రతినిధులను ఏమార్చి పందులను గ్రామాల్లోని సంచరించే విధంగా వారు తెలివితేటలు ఉపయోగించేవారు. కానీ ఇటీవల చిన్న పిల్లలు ,వృద్దులు, పందుల చేతిలో పూర్తిస్థాయిలో గాయపడడం వీధుల్లో రాత్రింబగళు స్వేర విహారం చేయడం, పంటలను బాగా దెబ్బతీయటం వల్ల చర్యలు తట్టుకోలేక రైతులు కడుపు కాలి పందులకు గుళికల మందులు పెట్టి చంపేందుకు ప్రయత్నాలు కొనసాగించారు .దీంతో పందుల యజమానులు ఎట్టకేలకు చేసేది ఏమీ లేక పందులను పట్టుకోవడం వేరే ప్రాంతాలకు తరలించడం జరిగింది. అయితే ఈ పందుల తరలింపు శాశ్వతమా లేదా తాత్కాలికమా అని స్థానిక ప్రజలు సందేహం వెలిబుచ్చుతున్నారు.ఎందుకంటే ఇదే విధంగా చాలాసార్లు పందులను పట్టుకుంటున్నారు అని చెప్పి పక్క గ్రామాల్లో వదిలిన సందర్భాలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధుల మాటలకు కట్టుబడి పందులు యజమానులు పందులను గ్రామాలకు దూరంగా ఉంచి పెంచుకుంటే అందరికీ మంచిదని ఆయా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# రైల్వే కోడూరు నుండి వెంకటగిరి రోడ్డుకు మోక్షం



రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వేకోడూరు నియోజక వర్గంలో కొన్ని సంవత్సరాలుగా ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న రైల్వే కోడూరు నుంచి వెంకటగిరి వరకు రోడ్డు పరిస్థితిపై ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయము వివరాలు సేకరించాలని కోరింది. ఈ సందర్భంగా గురువారం అన్నమయ్య జిల్లా అర్బన్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి తనయుడు టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి,జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, గుత్తి నరసింహ, ఎమ్మెల్యే వెంట తిరుపతి కడప హైవే నుండి కెఆర్ కండ్రిక, ఎస్ఆర్ఎస్ గిరిజన కాలనీ వరకు రోడ్డును క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాజంపేటలో తెలుగు తమ్ముళ్లు లక్ష సభ్యత్వాల సంబరాలు



రాజంపేట రూరల్, మేజర్న్యూస్ రాజంపేట పట్టణంలో అక్షరాల ఒక లక్ష క్రియాశీలక సభ్యత్వాలు అయినందున రాజంపేట తెలుగు తమ్ముళ్లు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి కేకులు కట్ చేసుకుని ఒకరినొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుగవాసి బాలసుబ్రమణ్యం సహకారంతోనే రాజంపేట పట్టణంలో నభూతో నా భవిష్యత్తు అన్న రీతిలో లక్ష సభ్యత్వాలు జరిగాయని, ఇది రాజంపేట చరిత్రలో ఒక మైలురాయి అన్నారు. ఎవరు ఎలాంటి విమర్శలు చేసిన ముక్కుసూటి తనంతో తాను నమ్ముకున్న సిద్ధాంతాలకు అనుగుణంగా కార్యకర్తలకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తూ తాను మనసా వాచా కర్మణా త్రికరణ శుద్ధిగా సుఖవాసి బాలసుబ్రమణ్యం పనిచేస్తున్నారన్నారు. ఆయన బాటలోనే మేమందరం ఎల్లవేళలా నడుచుకుంటా మన్నారు గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, లాయర్ లక్ష్మీనారాయణ, ఊటుకూరుకి చెందిన నామ హరినాథ్, టిడిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం: రోడ్లు భవనాల శాఖ మంత్రి





ఒంటిమిట్ట మేజర్న్యూస్ ఆంధ్రప్రదేశ్లోని రోడ్లను సర్వాంగ సుందరంగా గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్ది ప్రయాణికుల కళ్ళు మెరిసే విధంగా కానుకగా అందిస్తామని గురువారం ఆంధ్రప్రదేశ్ రోడ్లు భవనాల పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఒంటిమిట్ట మండలం మలకాటపల్లిలో గుంతల రహిత కార్యక్రమం ప్రారంభించి సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ముందుగా మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయనకు పూలమాలలతో ఘన స్వాగతం పలకడం జరిగింది. ముందుగా ఆయన జిల్లా ఆర్అండ్బి అధికారులతో రోడ్ల గుంతల మరమ్మత్తులను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఆయన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్లో రోడ్లు గుంతల మయమై ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగించాయని ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని రోడ్లు ప్రయాణికుల కళ్ళల్లో మిరుమిట్లు గొలిపే విధంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాతామన్నారు. వర్షాభావ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు పడిన రహదారులకు మరమ్మత్తులు చేయించి తీర్చిదిద్దడమే తన ప్రధాన కర్తవ్యం అన్నారు.4.9 లక్షల వ్యయంతో మలకాటిపల్లి నుంచి బెస్త పల్లె వరకు 11 కిలోమీటర్ల మేర రోడ్లు మరమ్మత్తు పనుల స్కెచ్ ప్లాన్లో పరిశీలించారు.2019 నుంచి 2024 సంవత్సరం వరకు రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని రహదారుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రోడ్ల పున నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను 860 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్టు ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రోడ్లు భవనాలు పర్యాటక కేంద్రాలు నిర్వీర్యం చేశారని వాటిన్నిటిని గాడిలో పెట్టి రాష్ట్ర ప్రజలకు ప్రయాణికులకు బహుమానంగా ఇస్తామన్నారు. ఇందుకు ప్రభుత్వం అధికారులు చాలా కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు అందరూ నష్టపోయారని తెలియజేశాడు. పిపి మోడల్ లో రాష్ట్ర రహదారులు జాతీయ రహదారుల అభివృద్ధి కోసం 3000 వేల కోట్లు నిధులు ఖర్చు చేస్తున్నామన్నాడు. భారత్ మాల కార్యక్రమంలో 28 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలపడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రయోజత కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో దాదాపుగా 70వేల కోట్లు ఖర్చుతో మరమ్మతులు అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశాడు. ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరేస్తున్నాడన్నాడు. వృద్ధాప్య పింఛన్లు 4000 ఒకటో తేదీ కల్లా తమ ఇళ్లకే పంపిణీ చేస్తున్నారన్నారు. మహిళలకు సరఫరా చేసే ఉచిత గ్యాస్ సిలిండర్లను దీపావళి నుంచి మొదటి విడతగా ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దశలవారీగా సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొదటి దశకు గాను 110 పనులకు గాను 15.97 కోట్లు నియోజకవర్గాల వారీగా పంపిణీ చేయడం జరిగిందన్నారు.657.635 కిలోమీటర్లు రాష్ట్రంలోని రహదారుల్లో గుంతలను బూర్చడం మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్ చివరినాటికి 15% పనులను పూర్తి చేసామని ఈ సందర్భంగా ఆయన సమావేశంలో తెలపడం జరిగింది. మళ్లీ దశలో 169 పనులకు గాను 22.08 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.830.47 కిలోమీటర్లలో ఏర్పడిన గుంతలను బుర్చడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఇప్పటికే టెండర్లను పిలవడం జరిగిందని సంక్రాంతి నాటికి గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్ది రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి కానుకగా ఇవ్వడమే తమ ధ్యేయంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి ధ్యేయంగా పెట్టుకున్నాడని ఈ సమావేశంలో ఆయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప ఆర్ అండ్ బి ఈ నాగేశ్వర్ రెడ్డి, కడప ఆర్అండ్బి ఈ ఈ మాధవి, ఇంచార్జ్ ఆర్డీవో వెంకటా చలపతి, డి ఈ శేషావల్లి, ఏఈ గంగిరెడ్డి, ఒంటిమిట్ట తాసిల్దార్ రమణమ్మ, రాజంపేట నియోజకవర్గ పార్లమెంట్ ఇన్చార్జ్, చమర్తి. జగన్మోహన్ రాజు, మేడ. విజయ శేఖర్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షుడు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# డిఎస్పి ని కలిసిన కలసపాడు ఎస్వీజి చర్చి కమిటీ సభ్యులు



కలసపాడు, మేజర్ న్యూస్ : కలసపాడు పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ 137వ వార్షికోత్సవమునకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ను తిరునాళ్ళుకు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతిష్ఠ పండుగ కు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు మరియు సన్మానించారు. చర్చి గురువులు రెవరెండ్.మద్దెల.ఆనంద్ బాబు, రెవరెండ్ సింగమాల ఆశిష్,గాబ్రియేల్ బాబు, ఎం.శ్రీనివాస్ పాల్, కారు.జె.ప్రవీణ్ కుమార్ (చిన్ను),ఎస్.ప్రవీణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీలపై వివక్ష విడనాడాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణం అంబేద్కర్ భవనం నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ 2వ మహాసభ కామ్రేడ్స్ గౌసియా బేగం, సుందరయ్య అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ మహాసభలను సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రారంభించి ఆయన మాట్లాడుతూ..కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి మైనార్టీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ లపై ఆధారపడి పనిచేస్తుందని గుర్తు చేశారు. 2019లో బిజెపికి 303 ఎం.పీ. సీట్లు ఇచ్చిన ప్రజలు, 2024 18వ సార్వత్రిక ఎన్నికల్లో 2024 లో 240 ఎం.పీ. సీట్లకు పరిమితం చేశారన్నారు. 63 సీట్లు దేశ ప్రజలు తగ్గించారన్నారు. కాంగ్రెస్కు 44 సెట్ల నుండి 99 సీట్లకు బలమైన ప్రతిపక్షంగా దేశ ప్రజలు పెంచారన్నారు. బిజెపి హిందుత్వంకు ప్రత్యామ్నయం లౌకికవాదం, సామ్యవాదమే అని వారు తెలిపారు. ఇజ్రాయిల్ జియోనిజం, బిజెపి హిందుత్వ ఆలోచన ఒకటేనన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి 235 ఎమ్మెల్యే సీట్లతో సంపూర్ణ మెజార్టీ టిడిపి కి ప్రజలు ఇచ్చినా, జనసేన, బిజెపి లతో కలిపి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం వందరోజుల పరిపాలన పూర్తయినప్పటికీ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా ఉచితంగా గ్రాంట్ రూపంలో ఇవ్వలేదన్నారు. అయినప్పటికీ టిడిపి, జనసేన బిజెపిని నిందించడం గాని, విమర్శించడం గాని లేదన్నారు. కడప నియోజకవర్గంలోని పోరుమామిళ్ల ప్రాంతం కాశీనాయన, కలసపాడు మండలాలకు సాగునీరు అందించే వెలుగొండ రిజర్వాయర్ పూర్తిగా నిర్మించడానికి 800 కోట్ల రూపాయలు అవసరం ఉందని, వామికొండ, సర్వరాయ సాగర్ బిగించడం పూర్తి నిర్మాణానికి, పంటకాలకు




అభివృద్ధికి నిధులు 1000 కోట్ల అవసరం ఉందన్నారు. 2024-25 రాష్ట్ర బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఎద్దేవా చేశారు. కడప జిల్లాలోని 36 మండలాలలో, ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకుండా జిల్లా రైతాంగాన్ని నష్టపరిచారు. పులివెందుల మెడికల్ కాలేజీకి మంజూరు అయిన 50 ఎం.బి.బి.ఎస్. సీట్లను రద్దు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీకి గతంలో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని, తన ప్రభుత్వం రాగానే నిర్మిస్తానని ఎన్నికల ముందు నమ్మబలికారని, ఈ బడ్జెట్లో కడప ఉక్కుకు ఒక్క రూపాయి కూడా ఒక రూపాయి కూడా కేటాయించలేదని ఎద్దేవా చేశారు. మాజీ సీ.ఎం. జగన్ జిల్లా కడప జిల్లా అయినందున కడప జిల్లా పట్ల చంద్రబాబు నాయుడు వివక్షత చూపుతున్నట్లుగా జిల్లా ప్రజలు భావిస్తున్నారని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ బి.మనోహర్, ఏ.రామ్మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం





పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం కార్తీక మాసాన్ని పురస్కరించుకు ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు . అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కలు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలంలోని స్థానిక గొందిపల్లె గ్రామపంచాయతీలోని చిన్న గొందిపల్లె లో నూతనంగా నిర్మించిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని గ్రామస్థుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పురోహితులు గడియారం కిరణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు భాగంగా గణపతి పూజ, స్వస్తివాచనం, పంచగా వ్యప్రాసనం, మేళన, ఆచార్యది రూత్విక్ గరణం, వానకుల స్థాపన, వన గ్రహ, వాస్తు మండల ఆరాధన, యంత్రానికి ఏక వార రుద్రాభిషేకం, నవగ్రహ మూలమంత్ర హోమము తదుపరి పూజలను విగ్రహ గర్తన్యాసం యంత్ర ప్రతిష్ట అనంతరం విగ్రహ ప్రతిష్ట జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి,వేముల జెడ్పిటిసి కోగటం వెంకట భయపు రెడ్డి , సింగల్ విండో ఈశ్వరయ్య ,ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంపీపీ కుమారుడు చల్లా శివ రామ కృష్ణయ్య, వైస్ ఎంపీపీ చంద మల్ రెడ్డి,సర్పంచ్ నారాయణమ్మ,ఎదుల భాస్కర్ రెడ్డి,గ్రామస్తులు అధికారులు సచివాలయం సిబ్బంది,పెద్ద ఎత్తున ఆంజనేయ స్వామి భక్తులు, పాల్గొన్నారు. అభయ ఆంజనేయ స్వామి ప్రతిష్ట రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం అలాగే కోలాటం, సాసవల చిన్నమ్మ కథ వంటి కార్యక్రమాలను నిర్వహించగా గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆడోల్సేసెంట్ హెల్త్, వెల్నెస్ దినోత్సవం



కలసపాడు, మేజర్ న్యూస్ : కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పిడుగుపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు పెండ్లిమర్రి,కేజీబీవీ స్కూల్ నందున ఆడోల్సేసెంట్ హెల్త్ డే నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో థీమ్ :- మెన్స్యువల్ హైజిన్ (ఋతుక్రమం) గురించి వివరించడం జరిగింది. దీనిలో భాగంగా శరీరంలో మార్పులానుగుణంగా, సహజసిద్ధంగా పిల్లలలో 9సంవత్సరాలు ఉండి 50 సంవత్సరాల వరకు ఈ ప్రక్రియ జరుగుతుంది. ఈ సమయం లో సానిటరీ పాడ్స్ ను తప్పనిసరిగా వాడాలి. వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలి. హ్యాండ్ వాష్ గురించి వివరించడం జరిగింది.మానసికంగా, ప్రవర్తన %డ% సామజికంగా దృడంగా ఉండాలి. దీనితో పాటు వాకింగ్, మెడిటేషన్, యోగ ప్రతి రోజు చేయాలి. న్యూట్రిషన్ ఫుడ్, తీసుకోవాలి. ఋతుచక్రం మీద వ్యక్తిగత పరీక్ష నిర్వహించి ప్రైజ్ లు 1,2,3 లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కస్తూరి గాంధీ బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి ,ఆడోల్సేసెంట్ హెల్త్ కౌన్సిలర్ ఓ. అనిల్ కుమార్,సామాజిక ఆరోగ్య కేంద్రం పోరుమామిళ్ల, సిహెచ్ఓ చంద్రకళ, ఎఎన్ఎం కుమారి, ఆశ వర్కర్ - జ్యోతి పాల్గొనడం జరిగింది.

# ప్రజలపై విద్యుత్ భారం మోపొద్దు

## ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి -సిపిఐ డిమాండ్

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ప్రజలపై విద్యుత్ భారాన్ని మొపొద్దని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పోరుమామిళ్ల మండల ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, కేశవ, డిమాండ్ చేశారు. గురువారం పోరుమామిళ్లలోని విద్యుత్ ఏడీఈ చంద్రకు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వంరాష్ట్రంలో పేద మధ్యతరగతి కుటుంబాలపై ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో 6,072 కోట్ల రూపాయలు అదనపు భారము మోపుతున్న మోపుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందుమేము అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వంమాట తప్పిందని, ప్రజలను మోసగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని,సర్దుబాటు చార్జీల బాదుడును ఆపాలన్నారు.విద్యుత్ సర్దుబాటు చార్జీలు ఉపసంహరించుకోవాలి,వచ్చే భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సీపీఐనాయకులు చెన్నయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు పేరయ్య, సాఫా, శ్రీనివాసులు, ఇమామ్, యోహాన్, తదితరులు పాల్గొన్నారు.




# మహాత్మా జ్యోతిబా పూలే 134వ వర్ధంతి

పులివెందుల మేజర్‌న్యూస్: మహాత్మా జ్యోతిబా పూలే 134 వ వర్ధంతి కార్యక్రమాన్ని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో పులివెందుల మండల అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి గారి అద్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో పులివెందుల మండల అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలం రెడ్డి ధృవ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి ని నిర్వహించడం జరిగింది. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘానికి సేవకుడెట్కన జ్యోతీరావ్ గోవిందరావ్ ఫులే మహారాష్ట్రలోని సతరా జిల్లాలోని వ్యవసాయ తోటమాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. జ్యోతిభా పూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు గోవిందరావు ఫులే (1827 ఏప్రిల్ 11 నుంచి 1890 నవంబరు 28 వరకు) జీవించి ఉన్నారు. ఒక భారతీయ సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత. అతను కులం పేరుతో తరతరాలుగా, అన్నిరకాలుగా అణచివేతకుగురెట్కన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులివెందుల కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ కుమార్ రెడ్డి, శంకరరెడ్డి, జయచందర్ రెడ్డి, తధితరులు పాలుగొన్నారు.

# ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ డిజిటల్ సేవలు సద్వినియోగం చేసుకోండి

## అసిస్టెంట్ మేనేజర్ కిషోర్ కుమార్ రెడ్డి


పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ఆంధ్ర ప్రగతి గ్రామీణబ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు నందు అన్ని డిజిటల్ సేవలు సౌకర్యం కలదన్నారు రూపే కార్డ్ సదుపాయం కూడా ఉందని ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు ఉన్నాయన్నారు ఏ బ్యాంకు ఖాతాదారుడైన మా బ్యాంకు వ్యాపార ప్రతినిధి వద్ద ఆధార్ కార్డుతో ఆర్థిక లావాదేవీలు జరుపుకునే అవకాశం కూడా ఉందన్నారు ఇలా ఎన్నో ఆకర్షణమైన పథకాలు ఉన్నాయని తెలిపారు ఖాతాదారుల శ్రేయస్సు తమ ప్రధాన ఉద్దేశం అన్నారు టర్మ్ డిపాజిట్లపై తమ బ్యాంకు అధిక వడ్డీ అందిస్తుందన్నారు. బ్యాంకు నందు అన్ని రకముల రుణ సౌకర్యం కలదన్నారు. అగ్రికల్చర్ లోన్స్ డైరీ లోన్స్ ఎడ్యుకేషన్ లోన్ కార్ లోన్




హౌసింగ్ లోన్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలికలజూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మేడా వెంకట గణేష్, అధ్యాపకులు రామచంద్రారెడ్డి, రామయ్య, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల సంస్కర్త మహాత్మా పూలే

## జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: సామాజిక సంఘసంస్కర్తగా, మహాత్ముడిగా కొనియాడబడిన జ్యోతి రావ్ పూలే వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో గురువారం స్థానిక వేంపల్లిలో ఉన్న తన కార్యాలయంలో జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ మహిళలకు విద్యా అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతి బా పూలే అని కొనియా డారు. బడుగు, బలహీన వర్గాలకు పూలే చేసిన సామాజిక సేవ శ్లాఘనీయమన్నారు మహిళల అక్షరాస్యతకు కృషి చేసిన మహనీయుడని కొనియా డారు. పూలే సేవలు చిరస్మర ణీయం ఆదర్శనీయమన్నారు తమ కూటమి ప్రభుత్వం మహాత్మ జ్యోతిబాపూలే అడుగు జాడల్లో నడుస్తూ బీసీల అభ్యు న్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు, బీసీలకు అత్యంత ప్రాధాన్యతినిస్తూ వారి అభ్యు న్నతికి పెద్దపీట వేసిందని చెప్పారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు శ్రీరాం, వెంకట రమణ, చెన్నక్రిష్ణారెడ్డి, నరసింహ్ములు తదితరులు పాల్గొన్నారు.

# ఆగిపోయిన ఆలయాల అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తాం

## ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి.మల్లికార్జున ప్రసాద్

పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గ పరిధిలో జిల్లా పరిధిలోను ఆగిపోయిన ఆలయాల నిర్మాణ పనులను సత్వరం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ పేర్కొన్నారు. పులివెందులలో గురువారం ఆయన శ్రీ అంకాలమ్మ తల్లి, శ్రీ పడమటి వీరాంజనేయ, శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయాల హుండీల లెక్కింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధి పనులను ప్రభుత్వ మారడంతో ఆగిపోవడం జరిగిందని అయితే ప్రభుత్వం మారినందున గతంలో చేపట్టిన పనుల వివరాలు, ఇతర వివరాలను కాంట్రాక్టర్ల ద్వారా సేకరించి ప్రభుత్వానికి తెలియజేయడమైనదని ప్రభుత్వం త్వరలో తగిన చర్యలు తీసుకొని వీటిని పూర్తి చేయించేందుకు కృషి చేస్తుందని ఆయన వెల్లడించారు. పులివెందులలోని శ్రీ రంగనాథ స్వామి, శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి, తూర్పు వీరాంజనేయ స్వామి ఆలయాలతో పాటు వేంపల్లి, మిగిలిన మండలాల్లో కూడా పలు అభివృద్ధి పనులు చివరి దశలో ఉన్నాయి వీటన్నిటిని పూర్తి చేయించేందుకు ప్రభుత్వ పెద్దల సహకారం తీసుకొని ముందుకు వెళ్తామని ఆయన వెల్లడించారు. ఆలయాల్లో భక్తులకు సరైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు కూడా దృష్టి సారించడం జరిగిందని ఆయన వెల్లడించారు.ఎండోమెంట్ శాఖలో బదిలీ అయిన అధికారులు ఇంతవరకు తాము బదిలీ అయిన ప్రాంతాలలో విధుల్లోకి చేరడం లేదన్న ప్రశ్నకు బదులిస్తూ వారి అభ్యర్థనలను తమకు తెలియజేశారని తాము ప్రభుత్వానికి వారు ఎందుకు చేర లేదన్న విషయమై ఒక నివేదన పంపనన్నట్లు ఆయన చెప్పారు. వివిధ కారణాల దృష్ట్యా పలువురు అధికారులు, ఈవోలు విధులలో చేరలేదని కొంతమంది చేరాలని ఉన్నప్పటికీ ఇతర అధికారులు వారికి విధుల బాధ్యతలను అప్పగించలేదని వెల్లడించారు. ఈ విషయమై త్వరలో ప్రభుత్వం తగిన చర్యలు



తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పులివెందుల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కొట్టే వెంకటరమణ తదితరులు ఉన్నారు.పులివెందులలోని శ్రీ అంకాలమ్మ తల్లి శ్రీ పడమటి వీరాంజనేయ స్వామి శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లిఆలయాల హుండీల లెక్కింపు. పులివెందుల పట్టణంలోని అంకాలమ్మ తల్లి, పడమటి వీరాంజనేయ స్వామి ఆలయం,మిట్టమల్లేశ్వర స్వామి ఆలయాల హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం ఏసీ మల్లికార్జున ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థాన హుండీ ఆదాయం20 6940కాగా, మిట్టమల్లేశ్వర స్వామి ఆలయం హుండి ఆదాయం 136,556 రూపాయలు, పడమటి వీరాంజనేయ స్వామి ఆలయంలో 96,041 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఏసీ వెల్లడించారు. ఈ కార్యక్రమాలలో శ్రీ రంగనాథ దేవస్థానం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈవో వెంకటరమణ అంకాలమ్మ తల్లి ,శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం ఆలయాల చైర్మన్లు తిరుమల శెట్టి వెంకటప్రసాద్ , సుధీకర్ రెడ్డి ,అర్చకులు రుద్ర స్వామి, సురేష్ బాబు ఆలయ పెద్దలు, కార్యవర్గ సభ్యులు దశరథ రామిరెడ్డి, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణ.. మనందరి భాధ్యత

## సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల అర్బన్ పరిధిలోని నగరిగుట్టలో ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ అందజేయాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించాకోవాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యకమములో ఆరోగ్య కార్యకర్త చిలకమ్మ, ఆశా కార్యకర్తలు రామీజా, రామాంజులమ్మ పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలేని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

## సిపిఎం పట్టణ కార్యదర్శి కే.శీనువాసులు

బద్వేల్, మేజర్‌న్యూస్ : జ్యోతిరావు పూలే గారి 134 వర్ధంతి పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలోని స్థానిక సుందరయ్య భవనం నందు గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కే.శీనువాసులు మాట్లాడుతూ భారత దేశంలో మహిళా అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త పూలే గారిని ఆ విధంగా భారత దేశంలో తొలిసారిగా బాలికల విద్య కోసం పాఠశాలలు స్థాపించ అనగారిన వర్గాల కోసం పోరాడాడు. సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తిని ఆయన కొనియాడారు. ఆయన నవంబర్ 28 1890 సంవత్సరంలో స్వర్గస్తులయ్యారని మహిళలు విద్య ద్వారానే కుటుంబం దేశం అభివృద్ధి చెందుతుందని తన భార్యకు విద్యను నేర్పించి మహారాష్ట్రలోని పూణేలో ఆధునిక భారతదేశంలోనే మొట్టమొదటి అతిశూద్ర బాలికల కోసం 1848 ఆగస్టు 17న పాఠశాలలను ఏర్పాటు చేసి ఆమెను ఆ పాఠశాలలో ఉపాధ్యాయురా లినిగా నియ మించి శ్రీ విద్య దాత ములంగిరిని పుస్తకాన్ని రచించి కుల, మత జాతి వివక్ష లేని సమాజం రావాలని ఆకాంక్షించారు సమాజంలో స్త్రీలు. పురుషులు సమానత్వమనిచాటి చెప్పారని స్వేచ్ఛ సమానత్వ సౌభాగ్యం గల



సమాజం రావాలని ఆశించారని ఆయన రచించిన పుస్తకాలలో ముఖ్యమైనది భారతదేశంలోని మొట్టమొదటి మహాత్మా అనే బిరుదు 1888 మే 11వ తేదీన బొంబాయిలో పొందారని కొనియాడుతూ ఆయన ఆశ సాధనం కోసం అందరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం బద్వేల్ పట్టణ నాయకులు ముడియం చిన్ని ఎస్‌కే ఆదిల్ రాయప్ప రాజగోపాల్ గంప సుబ్బరాయుడు, వెంకటేష్, బాలస్వామి బాలమ్మ ఫాతిమా రామలక్ష్మమ్మ నాగలక్ష్మి రోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప కథారచయిత కేతు విశ్వనాథరెడ్డి

కడప వైవీయూ, మేజర్‌న్యూస్: అభ్యుదయ రచయితగా రైతులు, పేదలు, పీడితుల పక్షాన నిలిచిన గొప్ప కథారచయిత కేతు విశ్వనాథరెడ్డి అనికులసచివులు ఆచార్య పి.పద్మ అన్నారు గురువారం వైవీయూ కేంద్ర సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం ఆర్ట్స్ బిల్డింగ్ లోని కవయిత్రి మొల్ల సమావేశ మందిరంలో ప్రసిద్ధ తెలుగు రచయిత కేతు విశ్వనాథ రెడ్డిజీవితం, రచనలపై 'నా దృష్టిలో' పేరుతో సాహిత్య కార్యక్రమం గురువారం నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య పద్మ మాట్లాడుతూ సాహిత్య అకాడమీ దేశంలోని 24భాషల అభివృ ద్ధికి కృషిచేస్తోందన్నారు. దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతోం దని గుర్తు చేశారు. పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ రైతుల దుర్భర జీవితం వారి ఆకలి బాధలు కేతు విశ్వనాథరెడ్డి రచనల్లో కనిపిస్తాయన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ప్రసిద్ధ తెలుగు రచయిత్రి ఆచార్య కాత్యాయనీ విద్మహే కీలక ఉపన్యాసం చేస్తూ వర్తమాన సామాజిక దుర్మార్గాలను సాం స్కృతిక కోణం నుంచి ఎదుర్కొన్న రచయిత కేతు విశ్వనాథ రెడ్డి తెలిపారు. మార్క్సిస్టు దృక్పథం కలిగిన అభ్యుదయ వాది ఆచార్య కేతు అని తెలిపారు.అతిథి,కీలకోపన్యాసకులు ఆచార్య కాత్యాయనీ విద్మహే ను తెలుగుశాఖాధిపతి ఆచార్య పార్వతి సభకు పరిచయం చేశారు.

# శిక్షణల పేరుతో ఉపాధ్యాయుల ప్రాణాలను బలిగొంటారా?

## విద్యాశాఖ అధికారుల తీరుపై యుటిఎఫ్ ధ్వజం

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : శిక్షణల పేరుతో ఉపాధ్యాయుల ప్రాణాలను బలిగొంటారా అని రాష్ట్ర ప్రభుత్వ మరియు విద్యాశాఖ అధికారుల తీరుపై యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు ధ్వజమెత్తారు. లీడర్షిప్ రెసిడెన్షియల్ శిక్షణా తరగతులలో ఇద్దరు ప్రధానోపాధ్యాయులు మరణించడం పట్ల, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని, విద్యాశాఖ అధికారుల తీరును, నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లీడర్షిప్ ట్రైనింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయులకు రెసిడెన్షియల్ శిక్షణలను ఏర్పాటుచేసి ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడిలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వేసవి సెలవులలో ఇవ్వాల్సిన శిక్షణలను విద్యా సంవత్సరం మధ్యలో ఏర్పాటు చేయడమే కాకుండా ఉపాధ్యాయులు ఖచ్చితంగా రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ పొందాలని అడ్డగోలు నిబంధనలను విధించి ఉపాధ్యాయులను వేధింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. రెసిడెన్షియల్ శిక్షణ కేంద్రాలలో సరైన వసతులను ప్రభుత్వం కల్పించడంలో వైఫల్యం చెందిందని ఆరోపించారు. శిక్షణా కేంద్రాలలో సరైన సౌకర్యాలు లేక, అనారోగ్యాలతో ఉన్న ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారుల వైఖరి వల్ల ఉపాధ్యాయులు తమ ప్రాణాలను పోగొట్టుకోవాల్సి వస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మొదటి విడత శిక్షణలో భాగంగా ఏలూరు జిల్లాలోని అగిరిపల్లె శిక్షణా కేంద్రంలో టి.వి.రత్న కుమార్ అనే ప్రధానోపాధ్యాయుడు గుండెపోటుతో మరణించగా, రెండవ విడత శిక్షణలో భాగంగా విజయనగరం జిల్లా, గజపతినగరంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులలో ఈరోజు సిరిపురం శ్రీనివాసరావు అనే మరో ప్రధానోపాధ్యాయుడు ఒత్తిడికి లోనై గుండెపోటుతో మరణించాడని పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో శిక్షణా తరగతులు నిర్వహించాలని, తప్పనిసరైతే కనీసం నాన్ రెసిడెన్షియల్ విధానంలో శిక్షణా తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలు చేసిన వినతులను ప్రభుత్వం ఖాతారు చేయకపోవడం వల్లే శిక్షణా కేంద్రంలో ఇద్దరు ప్రధానోపాధ్యాయుల మరణాలు చోటుచేసుకున్నాయని వారు ఆరోపించారు. ఉపాధ్యాయుల మరణానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుందో, విద్యాశాఖ అధికారులు బాధ్యత వహిస్తారో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్ శిక్షణలను ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తూ, శిక్షణల బహిష్కరణకు పిలుపునివ్వగా ప్రభుత్వం సంఘాలను చర్చలకు పిలిపించి నాన్ రెసిడెన్షియల్ విధానంలో శిక్షణలు ఇస్తామని, ఉపాధ్యాయులకు ఇబ్బంది, ఒత్తిడి లేని విధానంలో శిక్షణలు నిర్వహిస్తామని హామీ ఇచ్చి, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రెసిడెన్షియల్ విధానంలోనే శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఉపాధ్యాయులపై ఒత్తిడి కలిగించే విషయంలో గత ప్రభుత్వ విధానాలనే ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నదని ఆరోపించారు. నాన్ రెసిడెన్షియల్ విధానంలో కాకుండా రెసిడెన్షియల్ విధానంలో శిక్షణలు ఇవ్వడం వల్ల అదనంగా ఒనగూరే ప్రయోజనమేంటో ప్రభుత్వమే తేల్చి చెప్పాలన్నారు. ఇద్దరు ప్రధానోపాధ్యాయుల మరణానికి కారణమైన రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా తమ అనాలోచిత విధానాలను విడనాడి శిక్షణలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వేసవి సెలవులలో శిక్షణలను చేపట్టాలని వారు కోరారు. తప్పనిసరైతే నాన్ రెసిడెన్షియల్ విధానంలోనైనా శిక్షణా తరగతులను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ విధానాల వల్ల మృతి చెందిన ప్రధానోపాధ్యాయులకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. రెసిడెన్షియల్ శిక్షణను తక్షణమే రద్దు చేయకపోతే పోరుబాట పట్టాల్సి వస్తుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఏజాస్ అహ్మద్ నాయకులు సుబ్బారావు, వీరనారాయణ, శివకుమార్ రాజు, సూర్య కుమార్, గోపినాథ్, సుబ్బారెడ్డి, రామ కేశవ, హిపాజత్తుల్లా, అబ్దుల్ ఘని, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముళ్లపొదల మధ్య అంగన్వాడీ స్కూల్..?



కాశినాయన, మేజర్‌న్యూస్: కడపజిల్లా కాశినాయన మండలం వంకమర్రి హరి జనవాడలో మినీఅంగన్వాడీ కేంద్ర భవనం బుతు బంగ్లాను తలపించేలా మారిపోయింది. ఇందులో పిల్లలకు పాఠశాల నిర్వహిస్తున్నట్లు అధికారులు సెలవిస్తున్నారు.కానీ క్షేత్ర పరిశీలన చేస్తే అక్కడ ఎవ్వరూ ఏమి నడపటం లేదని స్పష్టం అవుతోంది. బడిచుట్టు ముళ్లపొదలు పెరిగిపోయాయి.మరుగు దొడ్లు దుర్వాసన తో పాటు వాడకంలో లేనట్లు తెలుస్తోంది. భవనంలో ఫ్లోరింగ్, బండలు పగిలి పోయి దర్శనమిస్తోంది. ఇక్కడ పాఠశాలలో 8మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నట్లు రికార్డుల లో తెలుస్తోంది.కానీ పిల్లలు మాత్రం రోడ్ల వెంట,మెయిన్ పాఠశాలలో ఉంటున్నట్లు తెలుస్తోంది. గురువారం పాటశాల ను పరిశీస్తే పాఠశాల నిర్వహాన లేదు.టీచర్ ఎక్కడ ఉన్నారో తెలియదు.పిల్లలు మాత్రం రోడ్ల వెంట ఉన్నారు.మరి వీరికి మంజూరు అవుతున్న సరుకులు ఏమ య్యాయి.ఎక్కడికి వెళ్తున్నాయనే ప్రశ్న మొదలవుతుంది.ఈవిషయ మై అంగ న్వాడీ సూపర్వైజర్ చంద్రకళను వివరణ కోరగా వంకమర్రి లో మినీ అంగ న్వాడీ పాఠశాలఉందని,భవనంలోఫ్లోరింగ్ దెబ్బతిందని, మరుగుదొడ్లు బాగాలేవని బాగు చేయించమని సర్పంచ్ కు తెలిపా మని,వాళ్ళు చేయిస్తామని చెప్పారన్నా రు.టీచర్ సచివాలయంలో నీటి సంఘాలు ఎన్నికల సమావేశంకు వెళ్లిందన్నారు

# 30వ తేదీ లోపు స్క్రీనింగ్ పరీక్షలను పూర్తి చేయాలి

## ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్



ముద్దనూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం ద్వారా ముద్దనూరులో విద్యార్థులకు చేస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను, ఈనెల 30వ తేదీలోపు పూర్తి చేయాలని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శ్రీకాంత్ తెలిపారు. ముద్దనూరు2 ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి, విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు రక్త పరీక్షలు, ఎత్తు, బరువు పరీక్షలు చేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని ముద్దనూరు ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలోని 573 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఈనెల 30వ తేదీ లోపు స్క్రీనింగ్ పరీక్షలను పూర్తిచేయాలని ఇక్కడి వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి రక్త పరీక్షలు, ఎత్తు బరువు పరీక్షలు పెండింగ్ లేకుండా ఆన్లైన్లో నమోదు చేసి వారికి ఇచ్చిన ఐడి కార్డులో నమోదు చేసి ఉంచాలని తెలిపారు. దీంతో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయడానికి సులభంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మండల ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎం ముష్కిన్ బి, సి హెచ్ ఓ లు, హెల్త్ అసిస్టెంట్ ఓబులేసు, ఆశా కార్యకర్తలు సుబ్బలక్ష్మమ్మ, ఉమా, చంద్రబాయ్ తదితరులు పాల్గొన్నట్లు మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# టిడిపి, వైకాపాలది లాలూచీ కుస్తీ : తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి, వైకాపా మధ్య లాలూచీ కుస్తీ నడుస్తోందని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. నేను కొట్టినట్లు నటిస్తా, నీవు ఏడ్చినట్లు నటించు అన్నట్లుందన్నారు. టిడిపి కూటమి పార్టీలు నిత్యం వైకాపా, జగన్ అవినీతి గురించి మాట్లాడుతుంటాయి.. సమయం వచ్చినప్పుడు మాత్రం సైలెంట్ గా ఉంటాయన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో సౌర విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో రూ.1750 కోట్ల అవినీతి జరిగిందని అమెరికా ప్రభుత్వ సంస్థలు ఆధారాలతో సహా కోర్టులో కేసులు వేశాయన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఒప్పందాలు రద్దు, విచారణ ఉండదని, చర్యలు తీసుకోదన్నారు.

**శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి..**

శాంతి భద్రతల పరిస్థితి నానాటికీ తీసికట్టు నాగంభట్లు అన్నట్లు తయారైందన్నారు. జిల్లాలో ఆర్టీపీపీ బూడిద కోసం కూటమి నాయకుల మధ్య యుద్ధం ప్రబల నిదర్శనమన్నారు. నెల్లూరు జిల్లా, కొడవలూరు మండలం రైల్వేగేటు వద్ద మంగళవారం రాత్రి హాసిని అనబడే హిజ్రా నాయకురాలిని కత్తులతో నరికి చంపారని తెలిపారు. రాష్ట్రంలో ఆడ, మగ, హిజ్రాలకు రక్షణ లేదన్నారు. ఇప్పటికైనా శాంతిభద్రతలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు, వేమారాజ, వెంకటేష్, బాషా, రమణ, నాగరాజు, రవి, మదార్, వినయ్, వేమయ్య, బద్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి..!

## జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని బద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను గురువారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా ఆయన పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు విద్యార్థుల తల్లిదండ్రులు టీచర్స్ మీటింగ్ ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా లో మొట్టమొదటిగా సెలెక్ట్ చేసినటువంటి ఉన్నత పాఠశాల నందు ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు వైద్యాధికారుల ఆరోగ్య పరీక్షలు ప్రతి ఒక్కరికి నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి బరువు,ఎత్తు రక్తహీనత శాతం, బాడీ మాస్ ఇండెక్స్ ఏదైనా సంక్రమణ అ సంక్రమణ వ్యాధులు ఉన్నట్లయితే పై ఆసుపత్రికి రెఫరల్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నాదని పేర్కొనడమైనది, ఏ విద్యార్థి రక్తహీనత లేకుండా ఐరన్ మాత్రలు కచ్చితంగా మింగాలని ఆయన ఆదేశించడం అయినది, ఈ కార్యక్రమంలో బద్వేల్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డాక్టర్ బి.మల్లేష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రమేష్,ఎపిడ్మోలజిస్ట్ ఖాజాముద్దీన్, వెంకటరమణ, డాక్టర్ జై వినయ్ కుమార్ డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ శరత్చంద్ర, డాక్టర్ సౌమ్య, ప్రధాన ఉపాధ్యాయులు కరిముల్లా వెంకటస్వామి రామచంద్ర రెడ్డి కంటి ఆఫీసర్ హుస్సేన్ య్య హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య,, కోటవీధి మరియు సురేందర్ నగర్ పరిధిలో పనిచేయు ఏఎన్ఎంసు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా ఏపీ రాష్ట్ర మాల మహానాడు 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



కడప, మేజర్‌న్యూస్: కడప నగరంలో ఉన్నటువంటి ఉపేంద్ర రెసిడెన్సి నందు కడప జిల్లా అధ్యక్షులు పాలెం సంజీవయ్య, కడప నగర అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యరాజ్ ల ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర మాల మహానాడు 13వ ఆవిర్భావ దినోత్సవ సందర్బంగా వేడుకలలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ శేఖర్ కి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించిన అనంతరం ర కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న కమిటీలన్నీ బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మరి అదే విధంగా ఉన్నటువంటి దళితుల సమస్యల విషయంలో ఏపీ రాష్ట్ర మాల మహానాడు దృష్టికి వచ్చిన వెంటనే పూర్తిస్థాయిలో స్పందించి పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. మరి అంతే కాకుండా పేద బడుగు బలహీన వర్గాలు అందరూ ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనారిటీలు వారి పిల్లలను బాగా చదివించి భారత రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించి ప్రతి కుటుంబంలో భారత రాజ్యాంగం ఉండాలని ప్రతి పిల్లలు చైతన్యవంతం కావాలని కోరడమైనది, ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షులు జేష్ఠది భాస్కర్, జమ్మలమడుగు తాలూకా యూత్ అధ్యక్షులు జె. దీపక్, బీసీ నాయకులు భాస్కర్, గూడెం చెరువు సంపత్ కుమార్, తప్పెట జయరాజు పాల్గొన్నారు.